RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 06 జూన్ 2026 శనివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:22 సంచిక:6

## వట్టేం పంప్ హౌస్ మూడో లిఫ్ట్ ను సందర్శించిన సీఎం.



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను రెండు రోజులపాటు పరిశీలించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామం వద్ద ఉన్న వట్టెం పంపు హౌస్ మూడో లిఫ్టును సందర్శించారు. ఎస్ జె ఆర్ పిఆర్ఎల్ఐఎస్ ( పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

2020– 2023 సంవత్సరం నాటికి రూ 3300 కోట్లు ప్రాజెక్టుకు ఖర్చు చేయగా, 2023వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు రూ. 800 కోట్లను ఖర్చుచేసి ప్రాజెక్ట్ పనులను కొనసాగించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న మిగతా సివిల్ పనులను రూ.90 కోట్లతో వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇక్కడ మొత్తం 10 పంపులు ఉండగా 5 పంపులను ఫిట్ చేసి ట్రయల్ రన్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. వర్షాకాలంలో నీళ్లు రాగానే వెంకటాద్రి రిజర్వాయర్ కు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలిస్తామన్నారు. ఈ రిజర్వాయర్ సామర్థ్యం మొత్తం 16.74 టీఎంసీలు కాగా స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం ద్వారా విడతల వారీగా రిజర్వాయర్ ను నింపడం జరుగుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా మొత్తం 12 లక్షల ముప్పై వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. అలాగే మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజలకు తాగునీటికి, పరిశ్రమలకు కూడా నీళ్లు అందుతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

### కేసీఆర్ రద్దయిన రూ.1000 నోటు వంటివారుసీఎం రేవంత్ రెడ్డి



మహబూబ్ నగర్ జూన్ 5 :పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని,సాగు తాగునీరుకు సంబంధించి క్షేత్రస్థాయి పర్యటన చేసి, పరిశీలించి భవిష్యత్ కార్యాచరణ తయారీకి చర్యలు చేపట్టినట్లుగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కష్టకాలంలో పాలమూరు నుంచి కేసీఆర్?ను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆశించామన్న ఆయన, కృష్ణా జలాలు పూర్తిగా జిల్లాలో ప్రవహించినా ఎన్నడూ ఒడిసిపట్టుకోలేదని ఆక్షేపించారు. కేసీఆర్ సీఎం అయ్యాక అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారన్నారు. పాలమరేవరెడ??డి ఎత్తిపోతల ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా సీఎం రేవరెడ్డిసా నార్లాపూర్ హెడ్ రెగ్యులేటర్ పరిశీలించారు. హెడ్ రెగ్యులేటర్ వద్ద ప్రాజెక్టుకు సంబంధించిన పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత తొందరగా ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.పాలమూరు–రంగారెడ్డి పూర్తయితే 26 లక్షల ఎకరాలకు ఆయకట్టు వచ్చేదని రేవంత్ రెడ్డి వివరించారు. ఆ ప్రాజెక్టు కోసం రూ.27 వేల కోట్ల ఖర్చు పెట్టి పంపులు, లిప్టు పనులు చేపడితే కేసీఆర్? ఇంట్లో కనక వర్షం కురిసిందన్నారు. కమీషన్ల పేరిట రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఒక్క ఎకరాకూ నీళ్లు ఇవ్వలేదన్నారు. జూరాల ప్రాజెక్టు మినహా జిల్లాలో అన్ని ప్రాజెక్టులు పెండింగ్?లో ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కూడా జరగలేదని తెలిపారు. పంపులు, లిప్టు పనుల్లో అవినీతిపై నాగం జనార్దన్ రెడ్డి ఏళ్ల తరబడి పోరాడారని తెలిపారు.

మిగతా 2లో

## కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

### ఆ స్థలాలల్లో మహిళలకు వాటా కల్పిస్తాం -మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్: పేదల జీవనోపాధికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా నియోజక వర్గాన్ని యూనిట్ గా తీసుకొని క్యూర్ పరిధిలో పేదలు నివాసముంటున్న ప్రాంతాలకు సమీపంలోనే అల్పదాయ (LIG), మధ్యతరగతి వర్గాలు (MIG) కు లక్ష ఇండ్లు నిర్మించ బోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఓ పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాల్లో లక్ష ఇండ్లను నిర్మించి ఆ స్థలములో వారి వాటాకు యజమానిని చేస్తూ పెడింటి ఆడబిడ్డలకు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శుక్రవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లకు ఇతర ప్రాంతాలల్లో 2.50 లక్షలు మొత్తం 3.50 లక్షల ఇండ్లకు ఇప్పటికే ప్రరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం జరిగిందని, దీనిని దృష్టిలోపెట్టుకొని అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

గత ప్రభుత్వం పేదల జీవన పరిస్థితులను, వారి ఉపాధి అవసరాలను ఏ మాత్రం పట్టించుకోకుండా హైదరాబాద్ నగరానికి 30–40 కిలోమీటర్ల దూరంలో అరకొరగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించిందని విమర్శించారు. ఇల్లు అనేది పేద కుటుంబానికి ఎంత అవసరమో, వారి జీవనోపాధి కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని గత పాలకులు విస్మరించారని అన్నారు.

రోజువారీ కూలి పనులు, చిన్న వ్యాపారాలు, ఉపాధి అవకాశాలపై ఆధారపడే పేద కుటుంబాలు నగర శివార్లలో నిర్మించిన ఇళ్లకు వెళ్లలేకపోయాయని, ఉపాధి దూరమవడంతో పాటు పిల్లల విద్య, వైద్య సదుపాయాలు, రవాణా వంటి సమస్యలు ఎదురవడంతో అనేక కుటుంబాలు ఆ ఇళ్లలో నివసించడానికి ఆసక్తి చూపలేదన్నారు. ఫలితంగా ఆ గృహాలు ఖాళీగా, నిరుపయోగంగా మిగిలిపోయాయని పేర్కొన్నారు.

ఇలాంటి తప్పిదాలను పునరావృతం చేయకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన జీవితం గడిపేలా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టబోతున్నామని, ఈ దిశగా విలువైన ప్రభుత్వ భూములను పేదల సంక్షేమం కోసం వినియోగిస్తూ లక్ష ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోన్నామని మంత్రి గారు వెల్లడించారు.



ముఖ్యంగా పేద కుటుంబాల మహిళలకు సొంతింటిపై హక్కు కల్పించడం ద్వారా వారి ఆర్థిక, సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సొంత ఇల్లు మహిళ సాధికారతకు, కుటుంబ స్థిరత్వానికి, భవిష్యత్ తరాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు. పేద అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి సౌకర్యవంతంగా ఉండేలా ఇండ్ల డిజైన్ లను రూపొందించాలని, ఇంటి నిర్మాణం కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉండేలా ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రెటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రహిత తెలంగాణ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

### ప్రజల భాగస్వామ్యం పెరగాలి.. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

హైదరాబాద్, జూన్ 5 , 2026: టీబీ రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రభుత్వ యంత్రాంగం, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్, తెలంగాణ ట్యూబర్క్యులోసిస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. టీబీ రహిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.శుక్రవారం లోక్‌భవన్‌లో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ సమీక్ష సమావేశంలో గవర్నర్ కార్యక్రమం అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్షయవ్యాధి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు, సాధించిన పురోగతి, ఎదురవుతున్న సవాళ్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెలంగాణ ట్యూబర్క్యులోసిస్ అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించారు.



మిగతా 2లో

## కరీంనగర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

వార్త 4 లో

## తెలంగాణ రైతాంగానికి వరం కానున్న కోహెడ అంతర్జాతీయ సమీకృత మార్కెట్



వార్త 2 లో

ప్రజాబలం

06 జూన్ 2026 శనివారం

## ప్రాంతీయ పార్టీలకు ఏమౌతోంది...

రాజకీయ పార్టీలు సిద్ధాతాలు ప్రాతిపదికను కాకుండా కేవలం కొన్ని నిర్దిష్ట సమీకరణాల వల్లే ముక్కలవుతున్నాయని స్పష్టమవుతోంది. ప్రాంతీయ పార్టీలలో అత్యధికం కుటుంబ పార్టీలుగా మారడం వాటి పతనానికి ప్రధాన కారణం. అధినేత తర్వాత ఆ స్థానం వారసులకే దక్కాలనే పట్టుదల, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లలో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది. మహారాష్ట్రో మహారాష్ట్రలో పవార్, బెంగాల్‌లో, యూపీలో యాదవ్ కుటుంబంలో జరిగిన గొడవలు దీనికి లైవ్ ఎగ్జాంపుల్స్ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు ప్రస్తుత రాజకీయంలో కీలక పాత్ర పోషిస్తున్నాయనే మరో ఆరోపణ బలంగా ఉంది. అవినీతి కేసుల విచారణలు ఎదుర్కొంటున్న చాలా మంది నాయుకులు, తమ రాజకీయ ఉనికిని , ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పక్షంతో, కేంద్రంలో ఉన్న పార్టీతో కలవడానికో, లేదా సొంత పార్టీని చీల్చడానికో సిద్ధపడుతున్నారు. ఆధునిక రాజకీయంలో భావజాలం అనేదానికి విలువ లేకుండా పోయింది. ఒకప్పుడు బద్ధశత్రువులుగా ఉన్న పార్టీలు కేవలంం అధికారం కోసం జత కట్టడం ఆ తర్వాత ప్రయోజనాలు నెరవేరకపోతే చీలిపోవడం సర్వసాధారణమైపోయింది. విపక్షాలకు కాలం చెల్లిపోలేదు. కానీ వారి పాత పద్ధతులకు మాత్రం కాలం చెల్లింది. వారసత్వ రాజకీయాలు, ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకపోవడం, కేవలం అధికార పక్షాన్ని తిట్టడమే ఎజెండాగా పెట్టుకవడం వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతోంది. విపక్షాలు కేవలం ఎన్నికల పొత్తులపై కాకుండా, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడలి. అప్పుడే మళ్లీ ప్రజల ఆదరణను పొందగలవు. లేదంటే ప్రాంతీయ పార్టీల మనుగడ హిస్టరీగా మారిపోనుంది. ప్రజాస్వామ్యానికి బలమైన ప్రతిపక్షం ప్రాణం లాంటిది. పాలకుల తప్పిదాలను ఎత్తి చూపుతూ, ప్రజల పక్షాన నిలబడాల్సిన విపక్షాలు నేడు భారత్ రాజకీయాల్లో ఉనికి కోసం పోరాడుతున్నాయి. ఒకప్పుడు ఢిల్లీ పీఠాన్ని శాసించిన శక్తులు, రాష్ట్రాల్లో దశాబ్దాల పాటు ఏక ఛత్రాధిపత్యం వహించిన ప్రాంతీయ పార్టీలు నేడు అంతర్గత కలహాలు, ఫిరాయింపులు, సాంకేతిక సమస్యలతో సతమతమవుతున్నాయి. ఢిల్లీ నుంచి దేశం అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నాయి. అయితే విపక్షాల ఈ పరిస్థితికి కారణం ఏంటీ? ఇప్పుడు చోటు చేసుకుంటున్న పరిణామాలు పంపిస్తున్న సంకేతాలు ఏంటో చూద్దాం. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌లో తిరుగుబాటు చోటుచేసుకుంది. బుధవారం నాడు తిరుగుబాటు ఎమ్మెల్యేలు తామే అసలైన తృణమూల్ అని స్పీకర్‌కు లేఖ రాశారు. ఎక్కువ మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలు ఉన్నందున పార్టీ అధికారం ఇప్పటికే మమత చేతుల నుంచి జారిపోయింది. తృణమూల్ గుర్తుపై గెలిచిన 80 మందిలో, 60 మంది ఇప్పుడు రెబెల్స్‌గా మారారు. ప్రతిపక్ష నాయకురాలు రీటబ్రత బెనర్జీ విలేకరుల సమావేశంలో, “మేము తృణమూల్ కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాము” అని అన్నారు. 2022లో మహారాష్ట్రలో ఇలాంటి పరిణామాలు ఎదురయ్యాయి. అప్పటి వరకు శివసేనలో నమ్మిన బంటుగా ఉంటూ వచ్చిన ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటు చేశారు. ఉద్ధవ్ థాకరే శివసేన నుంచి మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు విడిపోయారు. వారి పిటిషన్ ఆధారంగా, ఎన్నికల సంఘం అప్పటి తిరుగుబాటు శిబిరాన్ని నిజమైన శివసేనగా ప్రకటించింది. షిండే నిజమైన శివసేన గుర్తించి ‘బాణం, విల్లు’ చిహ్నం లభించింది. బాలాసాహెబ్ థాకరే సృష్టించిన పార్టీ, ఆ పార్టీ చిహ్నం రెండూ థాకరే కుటుంబం నుంచి జారి పోయాయి. తర్వాత ఎన్సీపీలో చీలక వచ్చింది. శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ మెజారిటీ ఎమ్మెల్యేలతో పార్టీని వీడి వేరు కుంపటి పెట్టారు. తమదై నిజమైన ఎన్సీపీ అంటూ ప్రకటించారు. దీంతో శరద్ పవర్ కూడా తన ఒరిజినల్ పార్టీని కోల్పోయారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో కూడా అదే సీన్స్ రిపీట్ అవుతున్నాయి. ఢిల్లీలో ఆప్ పరిస్థితి అలానే ఉంది. ఇప్పటికే మెజారిటీ ఎంపీలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరారు. తమకను ఆప్ ఎల్పీని విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు. తర్వాత పంజాబ్ వంతు వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఎన్నికలకు మరెంతో కాలం లేనందున అలాంటి పరిస్థితి లేకుండా నేరుగా ఎన్నికల ముందే పార్టీ చీలిపోనుందని అంటున్నారు. సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతా దళ్ వంటి పార్టీలు తమ ఉనికి కోసం నిరంతరం పోరాడాల్సి వస్తోంది. లోక్‌జనశక్తి లాంటి పార్టీలు ఇప్పటికే కుటుంబ కలహాలతో చీలిపోయాయి. తమిళనాడులో ద్రవిడ రాజకకీయ చరిత్రలో అన్నాడీఎంకేకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే జయలలిత మరణం తర్వాత ఆ పార్టీ రెండుగా చీలిపోయింది. ఎడప్పాడి పళనిస్వామి, ఓ పన్నీర్ సెల్వం, శశికళ, టీటీవీ దినకర్ వర్గాలుగా విడిపోయారు. ఇలా విడిపోవడంతో తర్వాత ఎన్నికల్లో డీఎంకే భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఇప్పుడు విజయ్ టీవీకే అధికారం చేపట్టిన తర్వాత ఒరిజినల్ అన్నాడీఎంకే విడిపోతోంది. చాలా మంది ఎమ్మెల్యే తిరుగుబాటుకు రెడీగా ఉన్నారు. ఇప్పటికే కొందరు రాజీనామా చేశారు. మరికొందరు చర్చలు జరుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇరప్పుడు ప్రతిపక్ష హోదా చుట్టూ తిరుగుతున్నాయి. గత ఎన్నికల్లో 175 స్థానాలకు కానూ కేవలం 11 స్థానాలకే పరిమితం అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇప్పుడు అసెంబ్లీలో తన గొంతు వినిపించడానికి న్యాయపోరాటం చేస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదా దక్కాలంటే పతి శాతం సభ్యులు ఉండాలి. అంటే రాష్ట్రంలో 18 సీట్లు సాధిస్తేనే ప్రతిపక్ష హోదా వస్తుందని కూటమి ప్రభుత్వ వాదన. కేవలం 11 సీట్లు ఉన్న జగన్ మోహన్ రెడ్డికి ఆ హోదా కల్పించలేమని స్పీకర్ కార్యాలయం స్పష్టం చేసింది. అయితే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వేరే విపక్షం లేదని ఏకైక విపక్షం తమదే కాబట్టి కచ్చితంగా ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనంటూ వైసీపీ పట్టుబడుతోంది. దీనిపై హైకోర్టులో కేసు విచారణ సాగుతోంది. తెలంగాణలో పదేళ్లపాటు తిరుగులేని శక్తిగా వెలిగిన బీఆర్ఎస్ నేడు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం గూటికి చేరేందుకు యత్నించారు.నియోజకవర్గాల అభివృద్ధి కోసమే అని వారు చెబుతున్నా, అది బహిరంగంగా జరుగుతున్న ఫిరాయింపులుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లినప్పటికీ, అసెంబ్లీ స్పీకర్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఆపార్టీకి షాక్ ఇచ్చింది. సాక్ష్యాధారాలు లేవనే కారణంతో అనర్హత పిటిషన్లు కొట్టివేశారు. ఒకప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో ఇతర పార్టీలను బలహీన పరిచిన బీఆర్ఎస్ ఇప్పుడు అదే వ్యూహానికి బలైపోతోంది.ఫిరాయింపుల సమయంలోనే కవిత కూడా పార్టీకి షాక్ ఇచ్చింది. తన మాట చెల్లుబాటు కావడం లేదని తనను పట్టించుకోవడం లేదని తిరుగుబాటు జెండా ఎగరేశారు. దీంతో ఆమెపై అనర్హత వేటు పడటంతో టీఆర్ఎస్ పేరుతో సొంత పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ వేదిక ద్వారా తన తండ్రి పార్టీ ఓటర్లనే టార్గెట్ చేశారు.

# తెలంగాణ రైతాంగానికి వరం కానున్న కోహెడ అంతర్జాతీయ సమీకృత మార్కెట్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో ప్రపంచ స్థాయి మార్కెట్ నిర్మాణం**

**ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా తెలంగాణ రైతాంగ భవిష్యత్తుకు కొత్త దిశానిర్దేశం చేసే కోహెడ అంతర్జాతీయ సమీకృత మార్కెట్ రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధిలో మైలురాయిగా నిలవనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కోహెడలో శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గతంలో నిలిచిపోయిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పునరుద్ధరించి అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు, ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) అనుసంధానం, రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని కోహెడ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 239 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్న ఈ మార్కెట్‌లో పండ్లు, కూరగాయలు, పూలు, మాంసం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు--అమ్మకాలు, ఎగుమతి--దిగుమతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆధునిక గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, లాజిస్టిక్స్ పార్కులు, ప్రాసెసింగ్ యూనిట్లు, రవాణా కేంద్రాలు వంటి ప్రపంచ స్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మూడు దశల్లో మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, తొలి దశ పనులను వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతు భరోసా, రైతు బీమా, పంటల కొనుగోలు వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు విస్తృత స్థాయిలో మద్దతు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కోహెడ ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తెలంగాణ వ్యవసాయ, ఉద్యానవన రంగాల అభివృద్ధికి నూతన ఊపునివ్వనుందని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం ఈ మార్కెట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కోహెడలో నిర్మించనున్న అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తెలంగాణ రైతాంగానికి, వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరంగా నిలవనుందని, సుమారు 239 ఎకరాల్లో, ఔటర్ రింగ్ రోడ్‌కు ఆనుకుని నిర్మించనున్న ఈ మార్కెట్ దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించే అవకాశం కల్పించడంతో పాటు, వినియోగదారులు ఒకే చోట నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసే విధంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి మణిహారంగా నిలిచే ఈ మార్కెట్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, మార్కెట్‌లోని ధరలు, లభ్యమయ్యే ఉత్పత్తుల వివరాలు ప్రజలు ఇంటి నుంచే తెలుసుకునే విధంగా వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రైతు--వినియోగదారుల మధ్య ప్రత్యక్ష అనుసంధానం కల్పించడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.



జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు, ప్రజాప్రతినిధులు, సభ్యులు హాజరుకానుండగా, వారి రవాణా, పార్కింగ్, తాగునీరు, భద్రత, విశ్రాంతి తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రదర్శనలు, సమాచార కేంద్రాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ సంస్థ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర వ్యవసాయం & సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ గోపి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీబీ రహిత తెలంగాణ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

## ప్రజల భాగస్వామ్యం పెరగాలి.. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్. చోంగ్తు, ఆరోగ్య శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ అమలును వివరించారు. టీబీ గుర్తింపు, నిర్ధారణ, చికిత్స ఫలితాలు, నివారణ చర్యలు, పోషకాహార సహాయం, ప్రజా భాగస్వామ్యం వంటి అంశాలపై వివరాలు వెల్లడించారు.

రాష్ట్రంలో 171 టీబీ యూనిట్లు, 435 టీబీ నిర్ధారణ కేంద్రాలు, 191 ర్యాపిడ్ మాలిక్యులర్ టెస్టింగ్ కేంద్రాలు, 52 పోర్టబుల్ హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే పరికరాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో 3.87 లక్షల మందికి పైగా హైరిస్క్ వర్గాలను స్క్రీనింగ్ చేయగా, 1.68 లక్షల ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, 7,663 మంది కొత్త టీబీ రోగులను గుర్తించి చికిత్సకు అనుసంధానం చేసినట్లు వెల్లడించారు.

అనంతరం తెలంగాణ ట్యూబర్క్యులోసిస్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక ప్రజెంటేషన్ ద్వారా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. టీబీపై అవగాహన కల్పించడం, రోగులకు పోషకాహార సహాయం అందించడం, సమాజంలో చైతన్యం పెంపొందించడం, ప్రభుత్వ కార్యక్రమాలకు తోడ్పాటు అందించడం వంటి అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు.సమీక్ష సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన గవర్నర్, ప్రస్తుతం తెలంగాణలో సుమారు 28 వేల మంది టీబీ రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. దేశాన్ని టీబీ రహితంగా తీర్చిదిద్దాలన్న ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.

అయితే గిరిజన, మారుమూల ప్రాంతాల్లో కొన్ని సవాళ్లు ఇంకా ఉన్నాయని గవర్నర్ పేర్కొన్నారు. కొందరు రోగులు మందులను పూర్తి స్థాయిలో తీసుకోవడం లేదని, ఎక్స్‌రే పరీక్షలకు దూరంగా ఉంటున్నారని, పోషకాహార లోపం కూడా సమస్యగా మారిందని చెప్పారు.

ఈ సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించామని, త్వరలోనే జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో ఆరోగ్య శాఖ ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించి స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని తెలిపారు.“టీబీ నిర్మూలనకు అడ్డుగా ఉన్న ప్రతి సమస్యను అధిగమించేందుకు కట్టుబడి ఉన్నాం. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం, మార్గదర్శకాలు కూడా తీసుకుంటాం. ప్రతి టీబీ రోగి ఆరు నెలల చికిత్సా కోర్సును పూర్తిచేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేలా చర్యలు తీసుకుంటాం” అని గవర్నర్ స్పష్టం చేశారు.

టీబీ నిర్ధారణ, చికిత్సలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కేసుల సంఖ్య పెరగడానికి కారణమవుతుందని ఆయన హెచ్చరించారు. “రోగులు ఎక్స్‌రే పరీక్షలు చేయించుకోకపోవడం లేదా మందులను క్రమం తప్పకుండా తీసుకోకపోవడం వల్ల వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. అందుకే నిరంతర పర్యవేక్షణ, ఫాలోఅప్ ఎంతో అవసరం” అని పేర్కొన్నారు.

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు స్వచ్ఛంద సంస్థల (ఎన్‌జీవోలు) భాగస్వామ్యాన్ని పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. టీబీ లక్షణాలు, ముందస్తు నిర్ధారణ, చికిత్స పూర్తి చేయాల్సిన అవసరం, పోషకాహార ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఎన్‌జీవోలు కీలక పాత్ర పోషించాలని చెప్పారు.

“టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి. వైద్యులు సూచించిన విధంగా మందులు తీసుకుంటే ఆరు నెలల్లో పూర్తిగా కోలుకోవచ్చు. అవగాహన, ప్రజల భాగస్వామ్యంతో ఒక్క రోగి కూడా చికిత్సకు దూరం కాకుండా చూడాలి” అని గవర్నర్ అన్నారు.

టీబీ నిర్మూలనలో తెలంగాణ గణనీయమైన పురోగతి సాధిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేసిన గవర్నర్, కేంద్ర ప్రభుత్వం లక్ష్యాలు, ప్రధాని శ్రీ నరేంద్ర మోది దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిశోర్, జాయింట్ సెక్రటరీ శశికిరణాచారి, తెలంగాణ ట్యూబర్క్యులోసిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుధీర్ ప్రసాద్, గౌరవ ప్రధాన కార్యదర్శి డి. బాలచంద్ర, జాయింట్ డైరెక్టర్ (టీబీ) డాక్టర్ రాజేశం, ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్‌తో పాటు ఆరోగ్య శాఖ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

మొదటి పేజీ తరువాయి

యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ పనులు

పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల నిధుల కోసం పక్కా కార్యాచరణతో క్షేత్రస్థాయి పర్యటన చేస్తామన్నారు. భూ సేకరణకు సంబంధించి రూపాయి ఎక్కువైనా ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. జిల్లా ప్రాజెక్టుల పూర్తికి సంపూర్ణంగా కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. తక్కువ భూసేకరణ ఉండి ఎక్కువ నీళ్లు నిల్వచేసుకునే ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేస్తామన్నారు.ప్రాజెక్టులను కొలిక్కి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. తాము పనులు చేపడుతుంటే వాళ్లు(బీఆర్ఎస్) రాజకీయ కార్యాచరణ చేపడుతున్నారని వివరించారు. పాపాలు చేయడమే కాకుండా కేసీఆర్ చేస్తుంటే చూడటం కూడా మహాపాపమని ఆక్షేపించారు. సాగునీటి ప్రాజెక్టులకు చేసిన అప్పులకు రూ.84 వేల కోట్లు చెల్లించారన్నారు. గత పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు చేసిన అప్పులకు రూ.52 వేల కోట్ల చెల్లించామన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు తాము అధికారంలోకి వచ్చాక రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. వాటిలో రూ.8 వేల కోట్లు పాలమూరు ప్రాజెక్టుకు ఇచ్చామని అన్నారు.

కేసీఆర్ రద్దయిన రూ.1000 నోటు వంటివారు

బీఆర్ఎస్ ఏ ప్రాజెక్టయినా మొదలు పెట్టి పూర్తి చేసిందా చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రాణహిత-చేవెళ్ల పేరు మార్చి ఊరు మార్చి దోపిడీ చేయడమే కేసీఆర్?కు తెలుసన్నారు. కేసీఆర్ సొంతంగా మొదలు పెట్టి చేపట్టిన ప్రాజెక్టు రాష్ట్రంలో ఒక్కటీ లేదన్నారు. ఆ ప్రాజెక్టుల విషయమై అసెంబ్లీలో చర్చిద్దామన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత చుక్క నీళ్లు తీసుకోకుండా ఎక్కువ వరి ఉత్పత్తి చేశామన్నారు. బీఆర్ఎస్ వ్యాఖ్యలకు ఒక్క పైసా విలువ లేదని, బీఆర్ఎస్ అనేది గతమన్నారు. కేసీఆర్ రద్దయిన రూ.1000 నోటు వంటి వారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి, నాయకులకు గతమే ఉందని, భవిష్యత్? లేదని రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు.

మహబూబ్?నగర్ జిల్లాలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలంటే 4 వేల ఎకరాల భూసేకరణ చేయాలని రేవంత్ రెడ్డి వివరించారు. భూసేకరణ, ఆర్? అండ్ ఆర్ లేకుండా రిజర్వాయర్లలో నీళు నింపగలమా అని ప్రశ్నించారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కంకణం కట్టుకుని ముందుకెళ్తున్నామని వివరించారు. గతంలో భారీగా అప్పులు చేయడం వల్ల ప్రాజెక్టులకు అప్పులు తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు రూ.55 వేల కోట్ల అంచనా వేసి రూ.27 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. 50 శాతం నిధులతో ఖర్చు లేకుండా 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయని చెప్పారు. ఉన్నదంతా దోచుకుని తమను దోషులుగా నిలబెడతామనే భ్రమల్లో ఉన్నారని ఆరోపించారు.

పాలమూరు పర్యటనలో రేవంత్ రెడ్డి - కార్రేవుపల్లి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన

నేడు రెండో రోజు సీఎం రేవంత్?రెడ్డి పాలమూరు పర్యటన - సాయంత్రం ఉద్దండాపూర్?లో ముఖ్యమంత్రి బహిరంగ సభ

## వివిధ మృతుల కుటుంబాలను పరామర్శించిన
## ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 05**బిమంగపేట,ములుగు జిల్లా మంగపేట మండలంలో ఇటీవల మరణించిన పలువురు మృతుల కుటుంబాలను ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈరోజు పరామర్శించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన ఆయన, బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు

ఇటీవల మరణించిన పెద్దాడి రామునమ్మ గారి చిత్రపటానికి లక్ష్మణ్ బాబు మరియు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ కష్టం వచ్చినా పార్టీ పరంగా వ్యక్తిగతంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో మంగపేట మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## హైటెక్స్‌లో 'థ్రెడ్ పోచంపల్లి' చేనేత పప్రదర్శన
## ఘనంగా ప్రారంభించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల



హైదరాబాద్ / యాదాద్రి భువనగిరి:జూన్ 5: యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి నేతృత్వంలో హైదరాబాద్ హైటెక్స్ (HITEX) హాల్ నెంబర్ 4 లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి (థ్రెడ్ పోచంపల్లి)లి చేనేత ప్రదర్శన మరియు విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు లితుమ్మల నాగేశ్వరరావు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ వైభవ ప్రారంభోత్సవ వేడుకలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్ పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన, గజం అంజయ్య విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రదర్శనలోని చేనేత స్టాళ్లను సందర్శించారు.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

### అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్

హైద్రాబాద్ జూన్ 5 :ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేసి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సికింద్రాబాద్ జిల్లా ా= నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కన్వీనర్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, విద్యా సామగ్రి లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులతో విద్యను వ్యాపారంగా మార్చాయని విమర్శించారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు అందించాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25% ఉచిత సీట్లు కచ్చితంగా అమలు చేయాలనిప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిద్ధు, టౌన్ కార్యవర్గ సభ్యుడు జీవన్,వంశీ, హర్ష, ప్రణవ్, సాయి చరణ్, కార్తీక్, జోయెల్, గగన్, సాయి తరుణ్, నవనీత్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు...

# సింగూరు ప్రాజెక్టు నుండి దిగువకు నీటి విడుదల




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 5 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** సింగూరు ప్రాజెక్టు అధికారులు ఈరోజు శుక్రవారం ఉదయం 08.25,ఎమ్,కు ఒక ప్రకటన విడుదల చేశారు, అదేమిటంటే, అందరికీ తెలియజేయునది ఏమనగా, సింగూరు ప్రాజెక్టు నుండి, త్రాగునీటి అవసరాల కోసం దిగువన ఉన్న మంజీరా బ్యారేజ్ కు (0.3) టీఎంసీల, నీటిని వదలడం జరుగుతుంది కాబట్టి ఈరోజు శుక్రవారం ఉదయం 09:30. గం,కు ప్రాజెక్ట్ గేట్ల ద్వారా, నీటిని విడుదల(3472 క్యూసెక్కులు) విడుదల చేయడం జరుగుతుంది కాబట్టి, ప్రాజెక్టు దిగువ ప్రాంతాల ప్రజలు,గొర్రెల పశువుల కాపరులు, తగిన బుద్ధస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా, నీటిపారుదల శాఖ, సింగూరు ప్రాజెక్టు, అధికారులు తెలియజేశారు.....

## వంజరి కులస్తులకు ఎస్టీ హోదా పునరుద్ధరించాలి:
## అఖిల భారత వంజరి సేవా సంఘం డిమాండ్





హైదరాబాద్, జూన్ 6: తెలంగాణలో వంజరి కులస్తులకు గతంలో ఉన్న ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్) హోదాను పునరుద్ధరించాలని, తక్షణ ఉపశమనంగా వారిని డి.ఎన్.టి (Denotified Tribes)గా గుర్తించాలని, అలాగే కుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారత వంజరి సేవా సంఘం మరియు తెలంగాణ వంజరి సేవా సంఘం డిమాండ్ చేశాయి.

శుక్రవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, 1978 వరకు ఎస్టీలుగా పరిగణించబడిన వంజరి కులస్తులను ఒక జీవో ద్వారా బీసీ-డి వర్గంలోకి మార్చడం వల్ల ఐదు దశాబ్దాలుగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కులగణనలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని, ఆర్థికంగా వెనుకబడిన వంజరి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

వంజరి కుల ఆరాధ్య సంత్ అయిన భగవాన్ బాబా పుణ్యతిథిని అధికారికంగా నిర్వహించాలని, అలాగే ప్రముఖ రాజకీయ నాయకుడు గోపీనాథ్ ముండేకు భారతరత్న ప్రకటించి ఆయన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఈ నెల 7న ఉప్పల్ బాగాయత్‌లో నిర్మించిన వంజరి కుల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి హాజరుకానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు వంజరి కుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంఘ నాయకులు కోరారు.

ఉప్పల్ ఆత్మగౌరవ భవనం పూర్తిగా వంజరి కులస్తుల స్వంత నిధులతో నిర్మించబడిందని, గత ప్రభుత్వం ప్రకటించిన రూ.1 కోటి నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని తెలిపారు. భవన అభివృద్ధి కోసం రూ.5 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే భవన నిర్మాణ ట్రస్టులో బీసీ సంక్షేమ శాఖ నిబంధనల ప్రకారం అన్ని నమోదిత వంజరి సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పదవీకాలం ముగిసినా ఇంకా పదవుల్లో కొనసాగుతున్నవ్ వ్యక్తుల ఆధిపత్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకుని సంఘానికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సాల్వేరు కృష్ణ, ఎదుగని శంకర్ నారాయణ, ఎరుగని హరినాథ్, ధాత్రికా కాశీనాథ్, యుగంధర్, కాలేరు సురేష్, ఎదుగని వెంకటేష్, శివప్రసాద్, రత్నం సంతోష్, అముద లక్ష్మణ్, మహదేవ్ ముండే తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే హెచ్ 143 నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఆర్యవైశ్య
## జిల్లా అధ్యక్షులు బుస్స సదానందం



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి జూన్ 05-06-206 వేములవాడ** పట్టణంలోని ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో టి యు డబ్ల్యు జే హెచ్ -143 వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుక్రవారం రోజున ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బుస్స దశరథం ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకమని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సేవలు అభినందనీయమని పాతికైలా సేవలు సమాజానికి ఎంతో అవసరం అని వారన్నారు. అలాగే జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్యలు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ సంక్షేమ కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని నూతన కార్యవర్గం పాత్రికేయుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ అందరికీ ఆదర్శంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులకు వారి కార్యవర్గానికి పాత్రికేయులు అందరు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు రసూల్, ఉపాధ్యక్షులు చింతలతానం దేవరాజ్, విష్ణు, జిల్లా సభ్యులు విజయ్, కోశాధికారి పంపరి నాగరాజు, దెబ్బేటి ప్రవీణ్ కుమార్, సందీప్, ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి జనార్ధన్, సభ్యులు చీకోటి అశోక్, బుస్స బుచ్చిబాబు, దైత కుమార్, చేపూరి రవీందర్, చేపూరి గణేష్, వాసవి క్లబ్ గవర్నర్ నరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్05 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**నేడు శుక్రవారంనర్సాపూర్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవులరాజిరెడ్డి, శివ్వంపేట మండలంలోని నవాబ్‌పేట, గ్రామం మరియుచిలిపిచెడు, మండలంలోని గౌతపూర్, గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులనుఅభినందించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు,ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలాకృషిచేస్తున్నామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# సంగారెడ్డి--పటాన్‌చెరు మధ్య రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## వర్షాకాలానికి ముందే జాతీయ రహదారి-65పై పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలి:జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/జాతీయ రహదారి–65పై సంగారెడ్డి నుండి పటాన్‌చెరు వరకు కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు,రోడ్డు నిర్మాణ పనులు,వాటర్ లాగింగ్ పాయింట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల తరలింపు,నీటి పైప్‌లైన్ల షిఫ్టింగ్, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు,గత ఏడాది ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు,ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్ల వద్ద తాత్కాలిక భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు,రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీలపై స్లాబులు ఏర్పాటు చేసి మూసివేయాలని చెప్పారు,అవసరమైన చోట వాటర్ పైప్‌లైన్లను వెంటనే షిఫ్ట్ చేయడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని జాతీయ రహదారి అధికారులకు సూచించారు,రోడ్డు విస్తరణ పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తక్షణమే తరలించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్, యుటిలిటీల షిఫ్టింగ్ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు,అలాగే రోడ్డు విస్తరణకు ప్రభావితమవుతున్న నివాస భవనాల యజమానులకు పరిహారం చెల్లించి తొలగింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు,జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారికి ఇరువైపులా ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా మున్సిపల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు,పెద్దాపూర్ పట్నం డాబా ఎదురుగా ఉన్న కల్వర్టును పరిశీలించిన కలెక్టర్, వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా కల్వర్టు వెంట్లను ముందుగానే శుభ్రపరిచి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు,ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఆర్ అండ్ బీ అధికారులు, జాతీయ రహదారుల డీఈఈ రామకృష్ణ, ఈఈ శ్రవణ్ ప్రకాష్, జీఎం రమేష్, ఆర్‌కేసీపీఎల్ కాంట్రాక్టర్ జయప్రకాష్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు, ఆర్డిఓ,తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంపద పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత...

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా** :నారాయణఖేడ్/ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) సంగారెడ్డి ప్రాంతీయ కార్యాలయ సంయుక్తంగా నారాయణఖేడ్‌లో పర్యావరణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,వృక్షారోపణను ప్రోత్సహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించబడింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రజలు ఎకో పార్కును సద్వినియోగం చేసుకోవడంతో పాటు పచ్చదనాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు,జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, అటవీ సంపద పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వృక్షారోపణ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు,తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని ప్రజలకు సూచించారు,ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శన స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో కాగితంతో తయారైన ఉత్పత్తులు, పునర్వినియోగ పదార్థాలు, స్టీల్ వాటర్ బాటిళ్లు, లంచ్ బాక్సులు, పేపర్, క్లాత్, జనపనార (జూట్) సంచులు, చెక్కతో తయారైన స్పూన్లు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రదర్శించారు. రోజువారీ జీవితంలో వీటి వినియోగం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు,అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను అధికారులు, ప్రజలతో చేయించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించడం, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం కోసం కృషి చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు,ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లాలోని వరుణ్ బేవరేజెస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎద్దుమైలారం ఓడీఎఫ్ స్థలం, పాశమైలారం జేకే ఫెన్నర్ సంస్థలలో నిర్వహించిన వృక్షారోపణ కార్యక్రమాల్లో కూడా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా అధికారులు ప్రజలను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే స్థిరమైన జీవన విధానాలను అలవరచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఏనుగుల దాడులతో భయంతో వణుకుతున్న కుప్పం ప్రజలు

కుప్పం ప్రజలు ఏనుగుల సంచారం, దాడులతో సతమతమవుతున్నారు. రామకుప్పం మండలంలోని చిన్నగరిగపల్లి సమీపంలో మామిడి తోట పై జంట ఏనుగులు దాడి చేసాయి. ఏనుగుల దాడుల్లో పంటలు పూర్తిగా దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగుల దాడి నుండి పంటలను రక్షించాలని కోరుతున్నారు. సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా సేవలు అందించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 05(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** రాయకోడ్/మండల పరిధిలోని సింగీతం కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలిత దేవి సందర్శించి పరిశీలించారు,అనంతరం రాయకోడ్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి,హాజరు రిజిస్టర్లు, వైద్య రికార్డులు, లేబర్ రూమ్, ప్రయోగశాల (ల్యాబ్) నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు,ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో సమావేశమై ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్నేహపూర్వకంగా మరియు బాధ్యతాయుతంగా సేవలు అందించాలని తెలిపారు. సమయపాలనను కచ్చితంగా పాటించాలని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరూ సెలవుపై వెళ్లరాదని ఆదేశించారు.అలాగే, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, ప్రజలకు మెరుగైన మరియు సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు,

## కరీంనగర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ



కరీంనగర్ నగరంలోని రాజీవ్ చౌక్‌లో రూ.70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహాన్ని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ సిటీగా ఆంధ్రా

విజయవాడ జూన్ 5, ఇప్పటివరకు ఐటీ రంగం అత్యధిక ఉద్యోగాలను కల్పిస్తోంది. ఏపీ సరికొత్త మైలురాళ్లు అందుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే గూగుల్ నుంచి మొదలు పెడితే పెద్దపెద్ద కంపెనీల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి. భారీగా కార్యకలాపాలను సాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే ఇక్కడితోనే ఏపీ పారిశ్రామిక ప్రస్థానం ఆగిపోవడం లేదు. అంతకుమించి అనేలాగా ఏపీ మంత్రి నారా లోకేష్ అడుగులు వేస్తున్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఐటీ రంగానికి విశేషమైన ప్రాధాన్యం ఇచ్చారు. పెట్టుబడులు పెట్టే విధంగా కంపెనీలకు ప్రోత్సాహకాలు కల్పించారు. ఆయన కల్పించిన స్వేచ్ఛాయుతమైన వాణిజ్య విధానం నేడు హైదరాబాద్ నగరాన్ని మన దేశానికి రెండవ ఐటి రాజధానిగా చేసింది.విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఐటీ రంగానికి విశేషమైన ప్రాధాన్యం ఇస్తున్నారు చంద్రబాబు. ఈ క్రమంలో దేశీయంగా పేరుపొందిన కంపెనీలు పెట్టుబడులు పెట్టే విధంగా రూపకల్పన చేస్తున్నారు. గూగుల్ నుంచి మొదలు పెడితే టిసిఎస్ వరకు పెద్ద పెద్ద కంపెనీలు ఆంధ్రప్రదేశ్లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఐటీరంగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియడం లేదు ఈ నేపథ్యంలో కొత్త ఆలోచన చేశారు ఏపీ మంత్రి నారా లోకేష్. తన తండ్రి మాదిరిగానే వినూత్నంగా ఆలోచించి.. ఏపీ రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు.నారా లోకేష్ ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్నారు. అక్కడ అనేక రకాల కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఏపీలో ఉన్న పరిస్థితుల గురించి.. పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న విధానాల గురించి వెల్లడించారు. ఇక్కడితోనే నారా లోకేష్ ఆగిపోలేదు. ఏకంగా స్పేస్ పాలసీ గురించి వెల్లడించారు. తమ రాష్ట్రానికి స్పేస్ పాలసీ అనేది ఒకటి ఉందని.. తద్వారా రెండు ప్రత్యేకమైన స్పేస్ సిటీలను ఏర్పాటు చేస్తున్నామని నారా లోకేష్ వివరించారు.రష్యాలోని ఎస్పీఐఎఫ్ వేదికగా జరుగుతున్న సదస్సులో ఆయన మాట్లాడారు.. స్పేస్ సిటీల ద్వారా 25వేల కోట్ల పెట్టుబడులు.. 5000 మందికి ప్రత్యక్షంగా.. 30 వేల మందికి పరోక్షంగా ఉద్యోగాలు అందిస్తామని ఆయన ప్రకటించారు.. అంతరిక్షంలో ప్రయోగాలు చేసే వాహనాలకు సంబంధించిన అసెంబ్లింగ్.. ఉపగ్రహాల తయారీ.. ఇతర పరికరాల కోసం తిరుపతి సమీపంలో దాదాపు 2,800 ఎకరాల విస్తీర్ణంలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని నారా లోకేష్ వివరించారు.ఇప్పటికే రాయల్ ఎన్ఫీల్డ్ రాయలసీమలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. కియా పరిశ్రమ రాయలసీమ ముఖ చిత్రాన్ని మార్చేసింది. ఇంకా అనేక రకాల పరిశ్రమలు రాయలసీమలో ఏర్పాటు కాబోతున్నాయి. ఇప్పుడు స్పేస్ సిటీ ద్వారా రాయలసీమలో ప్రధాన పట్టణమైన తిరుపతికి సరికొత్త గుర్తింపు రానుంది. ఆధ్యాత్మిక ప్రాంతంగా ప్రపంచ స్థాయి పేరు తెచ్చుకున్న తిరుపతి.. ఇప్పుడు పారిశ్రామికపరంగా కూడా సరికొత్తగా గుర్తింపును అందుకోనుంది.పారిశ్రామికంగా ఒక రాష్ట్రం బాగుంటేే పెట్టుబడులు బాగా వస్తాయి. ఆ రాష్ట్రానికి గ్లోబల్ గుర్తింపు తీసుకొస్తే పెట్టుబడులకు ఇబ్బంది ఉండదు. అందువల్లే నారా లోకేష్ దూకుడు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఆయన విదేశాలలో పర్యటిస్తూ.. పెద్దపెద్ద కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతూ.. వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించే విధంగా ఒప్పిస్తున్నారు. గతంలో దావోస్ లో పర్యటించిన నారా లోకేష్.. అనేక కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఎం ఓ యు లు కుదుర్చుకున్నారు. ఫలితంగా ఆ కంపెనీలు ఏపీ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి.ఇటీవల రాయల్ ఎన్ఫీల్డ్ వంటి కంపెనీ ఏపీలో పెట్టుబడులు పెట్టింది. రాయలసీమలో వాహనాల తయారీని చేపడుతోంది. గతంలోని రాయలసీమ ప్రాంతంలో కియా పరిశ్రమ ఏర్పాటు అయింది. ఇప్పుడు నారా లోకేష్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆ దేశ వ్యాపారవేత్తలతో సమావేశం అయ్యారు. మైక్రో ఎలక్ట్రానిక్స్ విభాగంలో పేరుపొందిన ఎలిమెంట్ గ్రూప్.. అల్యూమినియం ఉత్పత్తులు తయారుచేసే రూసాల్.. కెమికల్ ఉత్పత్తులు తయారుచేసే రస్కేమ్ వంటి కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తమ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలని వారిని ఆహ్వానించారు.వారితో సుదీర్ఘ సమయం సమావేశం నిర్వహించిన లోకేష్.. ఏపీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనుకూలమైన పరిస్థితుల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడిల ప్రోత్సాహక అనుమతుల గురించి వివరించారు. ఆ తర్వాత మాస్కో ట్రాన్స్పోర్ట్ డెవలప్మెంట్ సెంటర్ ను లోకేష్ సందర్శించారు. అక్కడి రవాణా వ్యవస్థ నిర్వహణపై స్థానిక అధికారులను ప్రశంసించారు. ఏపీ రాష్ట్రంలో కూడా ఇటువంటి విధానాన్ని అమలులోకి తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు.

# మంత్రాలయంలో జగనన్న కాలనీల కబ్జా

అనంతపురం, జూన్ 5, మంత్రాలయం నియోజకవర్గంలో భూకబ్జాల పర్వం జోరుగా కొనసాగుతోంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు 'జగనన్న కాలనీల' పేరుతో ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, ఈ పట్టాల పంపిణీ ప్రక్రియలో నిజమైన నిరుపేదలకు ఇళ్ల కేటాయింపు సరిగ్గా జరగలేదనే విమర్శలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ, గత ప్రభుత్వంలో పట్టాలు పొందిన లబ్ధిదారులలో చాలామంది ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని అక్కడ నివాసం ఉంటున్నారు. మరికొందరు బేస్‌మట్టం (పునాది) స్థాయిలోనే నిర్మాణాలను నిలిపివేయగా, ఇంకొందరు ఇప్పటివరకు అసలు ఎలాంటి పనులూ ప్రారంభించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా, జగనన్న కాలనీల్లో నివసించే ప్రజల సామాజిక అవసరాల కోసం, ప్రభుత్వ కార్యాలయాలు మరియు మౌలిక వసతుల కల్పన నిమిత్తం ప్రభుత్వం కొంత స్థలాన్ని 'బహిరంగ ప్రదేశం' (ఓపెన్ ప్లేస్)గా కేటాయించింది. ఇప్పుడు ఈ ఖాళీ స్థలాలపైనే కబ్జాదారుల కన్ను పడింది. రాత్రికి రాత్రి నకిలీ పట్టాలు సృష్టించడం, తెల్లారేసరికి సరిహద్దు రాళ్లు పాతి భూమిని ఆక్రమించుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. మొన్నటికి మొన్న కొంతమంది స్థానిక నాయకులు రంగంలోకి దిగి, "గత ప్రభుత్వంలోనే మాకు ఇక్కడ పట్టాలు ఇచ్చారు" అంటూ, అంతకుముందే అక్కడ రాళ్లు పాతకున్న కొందరు పేదల రాళ్లను పీకేసి, తమ మార్కింగ్ వేసుకుని వెళ్లారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. అయితే, రెవెన్యూ అధికారులు మాత్రం "ఆ స్థలం ఓపెన్ ప్లేస్ అని, తాము ఎవరికీ పట్టాలు ఇవ్వలేదని" స్పష్టం చేశారు. ఈ వివాదం ఇలా ఉండగానే, తాజాగా మరో వర్గం వారు వచ్చి అక్కడ కొత్తగా రాళ్లు పాతి, వాటికి నంబర్లు వేశారు. "గత వైసీపీ ప్రభుత్వం రాకముందే ఇక్కడ ప్రభుత్వ పోరంబోకు భూమి ఉందని, దానిని తమకు కేటాయించారని" చెబుతూ కొన్ని పట్టాలను చూపించడంతో స్థానికులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. అసలు ఎప్పుడు కొత్త పట్టాలు పుట్టుకొస్తున్నాయో, అంతకుముందు పాతిన రాళ్లను ఎవరు పీకేస్తున్నారో, ఆ పట్టాలను ఎవరు సృష్టిస్తున్నారో అర్థం కాక మంత్రాలయం గ్రామ ప్రజలు జుట్టు పీక్కుంటున్నారు. ఈ భూదందా వెనుక ఉన్న సూత్రధారులు ఎవరనేది మిస్టరీగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, మంత్రాలయంలో సాగుతున్న ఈ నకిలీ పట్టాల గుట్టు రట్టు చేయాలని స్థానికులు కోరుతున్నారు. కబ్జాల పర్వానికి అడ్డుకట్ట వేసి, వివాదాస్పద స్థలాలను కాపాడటంతో పాటు, నిజమైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు దక్కేలా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బెజవాడలో డబుల్ డెక్ ఫ్లైఓవర్...

విజయవాడ, జూన్ 5, ఆంధ్రప్రదేశ్ రాజధాని పరిధిలో ఉన్న విజయవాడలోని నిడమానూరు దగ్గర డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో మెట్రో ప్రతిపాదన కారణంగా ఈ ప్లాన్‌ను రద్దు చేశారు. తాజాగా విజయవాడ నిడమానూరు డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణం దిశగా మరోసారి అడగులుపడుతున్నాయి. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబును విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కలిసి డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ గురించి విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఈ సమస్యను వివరించారు.. గడ్కరీ కూడా సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆర్అండ్‌బీ స్పెషల్ సెక్రటరీ కృష్ణబాబు మోర్త్‌కు లేఖ రాశారు.. దీంతో మరోసారి ఫ్లై ఓవర్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఆర్అండ్‌బీ స్పెషల్ సెక్రటరీ కృష్ణబాబు నిడమానూర్ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ గురించి మోర్త్‌కు లేఖ రాశారు. విజయవాడలోని మహానాడు కూడలి నుంచి నిడమానూరు మధ్య ట్రాఫిక్ సమస్యలు పెరిగాయని వివరించారు. అలాగే ప్రమాదాల నివారించడానికి, విజయవాడ నుంచి విమానాశ్రయానికి ఇదే ప్రధాన మార్గమని గుర్తు చేశారు. అందుకే ఇక్కడ ఫ్లై ఓవర్ అవసరం చాలా ఉందని.. అందుకే ఇప్పటికే తయారుచేసిన డీపీఆర్‌ను అవసరమైన మార్పులు చేసి నిర్మాణాన్ని ప్రారంభించేలా చూడాలని కోరారు. త్వరలోనే దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందంటున్నారు. విజయవాడ బైపాస్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే.. అయినా సరే నగరంలోకి వచ్చే భారీ వాహనాల రద్దీ తగ్గలేదు. బైపాస్‌లో ఉన్న టోల్‌గేట్ల ఫీజులు కట్టకుండా తప్పించుకునేందుకు చాలామంది నగరానికి వచ్చేవారితో ఈ రూట్ ప్రమాదకరంగా మారిందంటున్నారు. ఎనికేపాడు, రామవరప్పాడు కూడళ్లలో ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అదే ఫ్లై ఓవర్ వస్తే నగరంలో ప్రమాదాలు జరిగే మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు జంక్షన్ వరకు 7 కిలోమీటర్ల మేర వాహనాల రద్దీ, ప్రమాదాలు తగ్గుతాయని చెబుతున్నారు అధికారులు. అందుకే ఫ్లై ఓవర్ అవసరం ఉందని చెబుతున్నారు. గతంలో ఏపీ మెట్రో కార్పొరేషన్ ఈ నిడమానూరు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలంటే రూ.వెయ్యి కోట్లు అవసరమని డీపీఆర్ సిద్ధం చేసింది. మొత్తం ఏడు కిలోమీటర్ల సెంట్రల్ మీడియం ఫ్లై ఓవర్‌లో 4.5 కిలో మీటర్ల డబుల్ డెక్కర్ పై వంతెన నిడమానూరునుంచి రామవం్‌ప్పాడు వరకు వస్తుంది. గతంలో మోర్త్.. విజయవాడ బైపాస్ అందుబాటులోకి వస్తే ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ అవసరం ఉండదని భావించి రద్దు చేసింది. ఇప్పుడు మళ్లీ ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి.

# వారసులకు నో ఎంట్రీ..

తిరుపతి, జూన్ 5, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం నడుస్తోంది. పార్టీలో సీనియర్లు తమ వారసులను రంగంలోకి దించుతామంటే జగన్మోహన్ రెడ్డి ఒప్పుకోవడం లేదు. కానీ పార్టీలో వివాదాస్పద నేతలు మాత్రం తమ వారసులను ఇట్టే ప్రకటిస్తున్నారు. దీనిని జీర్ణించుకోలేకపోతున్నారు సీనియర్లు. అంత వింతలా ఉందని చెబుతున్నారు. తమకు మాత్రం ఆంక్షలు విధించి.. బూతులు మాట్లాడే నేతలకు మాత్రం ఏంటి స్వేచ్ఛ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయ వారసుడిని ప్రకటించారు మరో మాజీ మంత్రి పేర్ని నాని. 2034 ఎన్నికల్లో కొడాలి నాని సోదరుడు కుమారుడు అర్జున్ గుడివాడ నుంచి పోటీ చేస్తారని చెప్పుకొచ్చారు. ఇదే కొడాలి నాని గత ఎన్నికలకు ముందు మచిలీపట్నం నుంచి పేర్ని నాని కుమారుడు కిట్టు పేరును ప్రకటించారు. అదే సమయంలో కొందరు సీనియర్లు అడిగితే మాత్రం జగన్ నో చెప్పారు. ఇప్పుడు తాజాగా కొడాలి నాని వారసుడు ప్రకటనతో సీనియర్లు రగిలిపోతున్నారు2024 ఎన్నికల్లో తమ వారసులను పోటీ చేయించాలని చూశారు చాలామంది నేతలు. ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణ దాసు, తమ్మినేని సీతారాం.. ఇలా ఈ జాబితాలో చాలామంది నేతలు ఉన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం పేర్ని నాని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వారికి మాత్రం తమ వారసులను బరిలో దించేందుకు అనుమతి ఇచ్చారు. అప్పట్లోనే సీనియర్లు మండిపడ్డారు. తాము క్రియాశీలకంగా ఉండగా వారసులను రాజకీయంగా యాక్టివ్ చేస్తాం అనుకుంటే అధినేత అనుమతి ఇవ్వకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. లోలోపల బాధ పడిపోయారు. ఇప్పుడు తాజాగా మాజీ మంత్రి పేర్ని నాని కొడాలి నాని వారసుడిని ప్రకటించేశారు. అధిష్టానం నిర్ణయంతో సంబంధం లేకుండా.. కనీసం అధినేతను సంప్రదించకుండా ఈ ప్రకటన చేయడం ఏంటనేది ఇప్పుడు వైసీపీ సీనియర్ల నుంచి వస్తున్న మాట. అసలు కొడాలి నాని గత రెండేళ్లుగా నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. అక్కడ టిడిపి ఎమ్మెల్యే దూకుడుతో ఉన్నారు. కనీసం పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఇప్పుడు వచ్చి ఆయన పోటీ చేస్తారు.. తరువాత వారి అన్న కుమారుడు పోటీ చేస్తాడు అంటూ ప్రకటన చేయడం ఏంటి అనేది వైసిపి సీనియర్ల నుంచి వినిపిస్తున్న మాట. పేర్ని నానికి ఉన్న స్వేచ్ఛ తమకు లేదా అని చాలామంది సీనియర్లు మండిపడుతున్నారు. శ్రీకాకుళంలో తమ్మినేని సీతారాం లాంటి నేత అయితే.. తనను నియోజకవర్గ ఇన్చార్జి నుంచి తప్పించి జూనియర్ కు అప్పగించడం పై రుస రుసలాడుతున్నారు. ఆయన ఒక్కరే కాదు సీనియర్లంతా ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కొడాలి నాని వారసుడిని పేర్ని నాని ప్రకటించిన తర్వాత సీనియర్లలో ఒక రకమైన అసంతృప్తి ప్రారంభం అయ్యింది

## పల్నాడు జిల్లాలో విషాదం:

## విద్యుత్ షాక్‌తో 12 ఏళ్ల బాలుడు మృతి

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా చంద్రరాజుపాలెం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురై ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన యోహాన్ రాజు (12) అనే బాలుడు శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా బాలుడిని హుటాహుటిన సమీపంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చేర్చిన అనంతరం వైద్యులు బాలుడిని బ్రతికించేందుకు శతవిధాలా ప్రయత్నించారు. అయితే, అప్పటికే పరిస్థితి విషమించడంతో బాలుడు చికిత్స పొందుతూ కన్నుమూశాడు. కళ్లముందే ఆడుకుంటూ తిరిగిన చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చంద్రరాజుపాలెం గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.

## అరుణాచలం గిరిప్రదక్షిణ దారిలో దారుణం

## 23 ఏండ్ల యువతిపై గ్యాంగ్రేప్.. 8 మంది అరెస్ట్

చెన్నై తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలంలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. భక్తులు అధిక సంఖ్యలో సంచరించే అరుణాచలం గిరిప్రదక్షిణ మార్గంలో ఇద్దరు యువతులపై దుండగులు దాడి చేయగా, వారిలో ఒక 23 ఏండ్ల యువతిపై సామూహిక అత్యాచారం జరిగిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మే 30న రాత్రి గిరిప్రదక్షిణకు వచ్చిన ఇద్దరు యువతులు అడిఅణ్ణామలై ప్రాంతం సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా కొందరు దుండగులు వారిని అడ్డగించారు. తరువాత బలవంతంగా సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ఒక యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం. మరో యువతిపై కూడా దౌర్జన్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది.

దుండగులు బాధితుల నగ్న వీడియోలు చిత్రీకరించి, వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. బాధితుల దగ్గరున్న బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులు దోచుకుని అక్కడి నుంచి పరారైయారు.

మే 31న తిరువణ్ణామలైలోని మహిళా పోలీస్ స్టేషన్ను బాధితులు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ కేసును ఛేదించేందుకు ఐదు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసిన అధికారులు, వివిధ ప్రాంతాల్లో గాలింపు ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా మొత్తం 11 మంది నిందితులను గుర్తించినట్లు సమాచారం. వారిలో వాసుదేవన్, ఆకాష్, అప్పు, హరిహరన్, అరుణ్ కుమార్, శివగణేష్‌తో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిసింది. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది

# తృణమూల్ లో టార్గెట్ అభిషేక్

కోల్ కత్తా, జూన్ 6, బెంగాల్ లో ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ, సామాజిక పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యమంత్రి సువేందు అధికారి అటు రాజకీయంగా, ఇటు పరిపాలనా పరంగా వేగంగా పట్టు సాధిస్తున్నారు. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష తృణమూల్ కాంగ్రెస్ ని చెడుగుడు ఆడుకుంటున్నారు. దీదీ మమత బెనర్జీ హయాంలో తీసుకున్న చాలా నిర్ణయాలను రద్దు చేసేశారు. వాటి స్థానంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న జాతీయవాద దృక్పథంతో వుండే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది ఇలా వుండగా? ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ చాలా సంవత్సరాలు బెంగాల్ ను పరిపాలించారు. బీజేపీ కార్యకర్తలే టార్గెట్ గా రాజకీయాలు చేస్తూ వచ్చారు. కానీ.. ఇప్పుడు బెంగాల్ లో మమతా బెనర్జీ అధికారంలో లేరు. సహజంగానే ఇప్పటి బీజేపీ ప్రభుత్వానికి మమతా బెనర్జీయే టార్గెట్ కావాలి. కానీ.. అలా కావడం లేదు. మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ లో నెంబర్ 2 స్థానంలో వున్న అభిషేక్ బెనర్జీ టార్గెట్ అవుతున్నారు. ఏకంగా అభిషేక్ బెనర్జీపై దాడే జరిగింది. బీజేపీ నేతలందరికీ అభిషేక్ టార్గెట్ అయ్యారు. గత 15 ఏళ్లుగా తిరుగులేని ఆధిపత్యాన్ని చెలాయించిన ఎఠఅ, 294 మంది సభ్యులు కలిగిన శాసనసభలో కేవలం 80 స్థానాలకు పరిమితమైపోగా, ఃఏఖ ఏకంగా 208 స్థానాలను గెలుచుకుని భారీ మెజారిటీని సొంతం చేసుకుంది. ఈ ఘోర పరాజయం తరువాత, ఎఠఅ తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. పార్టీ శ్రేణులు చెల్లాచెదురవుతున్నాయి, నాయకులు పార్టీకి రాజీనామాలు కూడా చేస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ దుస్థితికి ఏ రాజకీయ నాయకుడూ గానీ, ప్రజలు గానీ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీని నిందించడం లేదు; దానికి బదులుగా, ఆ ఆగ్రహమంతా ఆమె మేనల్లుడు, వారసుడైన అభిషేక్ బెనర్జీ వైపే మళ్లుతోంది. కోల్‌కతా ప్రజలలో అభిషేక్ బెనర్జీ పట్ల ఉన్న ఆగ్రహం ఏ ఒక్కసారిగానో ప్రజ్వరిల్లలేదు. అయితే.. దీని వెనుక ఓ కారణం వున్నట్లు అభిప్రాయాలున్నాయి. కాళీఘాట్‌లో ఉన్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నివాసం అత్యంత నిరాడంబరమైందింగా వుండేది. అదే అభిషేక్ బెనర్జీ నివాసమైన "శాంతి నికేతన్" నిత్యం వైభవం, ఆడంబరాలకు ప్రతీకగా వుండేది. బారికేడ్లతో ఆ ప్రాంతాన్ని మూసేసేవారు. దీంతో ప్రజలకు కూడా తీవ్ర అసౌకర్యం కలిగేది. అంతేకాకుండా అభిషేక్ కాన్వాయ్ వెళ్లిన ప్రతీ సందర్భంలోనూ రోడ్లను చాలా సేపు మూసేసేవారు. దీంతో ప్రజలకు అభిషేక్ అంటే విరక్తి పుట్టింది. అభిషేక్ అంటేనే ఆడంబరాలు, అధికార దర్పం అని తేలిపోయింది. తాజాగా టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి అభిషేక్ బెనర్జీ సోనార్‌పూర్ వెళ్లారు. ఆ సమయంలో ఓ గుంపు ఆయన్ను చుట్టుముట్టింది. దొంగ దొంగ అంటూ నినాదాలు కూడా ఇచ్చారు. గుడ్లు, రాళ్లతో కూడా దాడికి దిగారు. అయితే.. దీనికి బీజేపీయే కారణమని టీఎంసీ చెబుతుంటే.. ఏళ్ల తరబడి సాగిన దుష్పరిపాలనపై ఆగ్రహంగానే స్థానికులే దాడికి దిగారని స్థానిక ప్రజలే పేర్కొంటున్నారు.

పార్టీలో అభిషేక్ అంచెలంచెలుగా ఎదగలేదు. క్షేత్ర స్థాయి నుంచి రాజకీయంలోకి రాలేదు. అమాంతంగా పార్టీలో ఎదిగిపోయారు. ఏమాత్రం రాజకీయ అనుభవం లేకుండా వచ్చేసి, పార్టీలోని సీనియర్లకు ముచ్చెమటలు పట్టించారు.

దీంతో సీనియర్లలో అసంతృప్తి రేగింది. 011 తర్వాత అభిషేక్ ప్రాముఖ్యత పెరగడం వల్లే? చివరికి 2017లో పార్టీని వీడిన? ముకుల్ రాయ్ వంటి సమర్థుడైన వ్యూహకర్త సైడ్ అయిపోయారు. అప్పటి టీఎంసీ నేత, ఇప్పటి ముఖ్యమంత్రి సువేందు విషయంలోనూ ఇదే జరిగింది. ఇక.. మరో అంశంలోనూ పార్టీలో, ప్రజల్లో, కేడర్ లో ఆగ్రహం వుంది.

ఐ ప్యాక్ అనే సంస్థను తీసుకొచ్చింది అభిషేకే అని అంటారు. దీంతో కేడర్ చుట్టూ కాకుండా, దాని చుట్టూ రాజకీయాలు తిరిగాయి. క్షేత్రస్థాయి నాయకులను పక్కన పెట్టి, పార్టీ మొత్తాన్ని ఒక "కార్పొరేట్ తరహాలో హైజాక్" చేశారని ఆగ్రహం కూడా వుంది

# ముగిసిన డీఎంకే, కాంగ్రెస్ బంధం

చెన్నై, జూన్ 5, (న్యూస్ పల్స్) రాజకీయాలు అంటే అవసరాలు మాత్రమే ఉంటాయి. ఆ సమయానికి అనుకూలంగా ఉన్న వాటితోనే రాజకీయ పార్టీలు స్నేహం కొనసాగిస్తాయి. ఒకసారి అవసరం తీరితే మీకు మీరే మాకు మేమే అన్నట్టుగా వ్యవహరిస్తూ ఉంటాయి. మన దేశ రాజకీయాలలో ఇది కొత్తది కాదు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. టీవీకే లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. కాకపోతే అధికారాన్ని సొంతం చేసుకునే విధంగా ఆ పార్టీకి మెజారిటీ రాలేదు. దీంతో అనేక పార్టీల సపోర్ట్ తీసుకుంది. ఇందులో కాంగ్రెస్ కూడా ఉంది. కాంగ్రెస్ మొన్నటి దాకా డీఎంకేకు సపోర్ట్ చేసింది. డీఎంకే మెరుగైన స్థానాలు సాధించకపోవడం.. అన్నిటికంటే ముఖ్యంగా స్టాలిన్ కూడా ఓడిపోవడంతో ఆ పార్టీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా యూటర్న్ తీసుకుంది. మరో మాటకు తావు లేకుండా టీవీ కేకు సపోర్ట్ చేసింది. అంతేకాదు, రాహుల్ గాంధీ విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా హాజరయ్యారు. ఇండియా కూటమిలో ఉంటూ డిఎంకె మిత్రభేదానికి పాల్పడింది. దీంతో అందరు ఊహించినట్టుగానే ఇండియాకుటమి నుంచి డీఎంకే బయటికి వస్తుందని అనుకున్నారు. ఇప్పుడు డీఎంకే అదే పని చేస్తోంది. ఈనెల 8న ఢిల్లీలో ప్రతిపక్ష కూటమి సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో తాము పాల్గొనబోమని డిఎంకె గురువారం స్పష్టం చేసింది. దాని వెనక కారణాన్ని కూడా వెల్లడించింది. ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ పాల్గొంటున్నది కాబట్టి.. తాము హాజరు అయ్యేది లేదని డీఎంకే స్పష్టం చేసింది. ఇండియా కూటమిలో అత్యంత బలమైన పార్టీ డిఎంకె. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది. ఆ తర్వాత టీవీ కేకు కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ ఇచ్చింది. దీంతో డిఎంకె ఒకింత అసంతృప్తిగా ఉంది. ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో డీఎంకే కూటమిలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసింది. ఐదు స్థానాలు సొంతం చేసుకుంది. మరోవైపు సమావేశానికి హాజరు కాకపోయినప్పటికీ.. మిగతా పార్టీలు వ్యక్తం చేసే దేశ సంక్షేమ అంశాలపై రాజీపడే ప్రసక్తి లేదని.. ఎప్పటి మాదిరిగా తమ గొంతును వినిపిస్తామని డిఎంకె వెల్లడించింది.. అయితే మరోసారి పార్లమెంటు ముందుకు డీ లిమిటేషన్ బిల్లు వస్తుందని వార్తలు వస్తున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బిజెపి సానుకూల ఫలితాలు సాధించిన నేపథ్యంలో.. ఈ బిల్ పాస్ అవడానికి అవకాశం ఉంది. టిఎంసి ఎంపీలు కూడా ఈ బిల్ ఆమోదం పొందడానికి సహకారం అందించే అవకాశం ఉందని సమాచారం. డీఎంకే కూడా సపోర్ట్ చేస్తుందని తెలుస్తోంది. అలాంటప్పుడు ఇండియా కూటమి ఏం చేస్తుందో చూడాల్సి ఉంది.

## గంజాయి నేరగాళ్లపై ఉక్కుపాదం



గుంటూరు గాంజా తాగే వారిపై జిల్లా పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. పాత నేరస్తులను మరియు రౌడీ షీటర్లు కు గాంజా అమ్మేవారికి ఎస్పీ వకుల్ జిందాల్ ఒకే సారి యూరిన్ టెస్టు నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ యూరిన్ టెస్ట్ నిర్వహించడం వల్ల గాంజా తాగే వారిని పక్కగా గుర్తించవచ్చు. గాంజా పాజిటివ్ అని తేలిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. గాంజా పాజిటివ్ వచ్చినవారు ఇచ్చిన సమాచారం మేరకు గాంజా ఎవరైతే అమ్ముతారో వారిని కూడా పట్టుకోవడం జరుగుతుంది. మరల మరల గాంజా అమ్మేవారిని ఇప్పటికే పీడీ యాక్ట్ ద్వారా పది మందిని కారాగారానికి పంపడం జరిగింది. ఎవరైనా గాంజా సేవించిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. గుంటూరు ని గాంజారహిత సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.

# ఎన్వీడియా బంపర్ ఆఫర్

హైదరాబాద్, జూన్ 5, లే ఆఫ్ లు కొనసాగుతున్నాయి. ఐటీ ఉద్యోగుల జాబ్ లు పోతున్నాయి. మనదేశం నుంచి మొదలు పెడితే అమెరికా వరకు ఇదే పరిస్థితి. ఉద్యోగాలు పోతే వచ్చే అవకాశం లేకుండా పోతోంది. దీంతో ఐటీ విభాగంలో పని చేసే వారు నరకం చూస్తున్నారు. ఉద్యోగం లేక.. వచ్చే అవకాశం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. చెల్లించాల్సిన ఈఎంఐలు, అప్పులు కొండల మాదిరిగా పేరుకుపోతున్నాయి.లే ఆఫ్ ల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన వారికి ఎన్విడియా కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. అమెరికాలో ఉంటున్న భారతీయ హెచ్ 1 బీ వీసాదారులు ఉద్యోగం కోల్పోతే 60 రోజుల్లో కొత్త ఉద్యోగం వెతుక్కోవాల్సి ఉంటుంది. లేకపోతే అమెరికా నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలు మొత్తం ఉద్యోగాలను తొలగిస్తున్న నేపథ్యంలో అనిశ్చితి వాతావరణం ఏర్పడింది.ఈక్రమంలో ప్రఖ్యాత ఐటీ కంపెనీ ఎన్ వీడియా విదేశాలలో ఉన్న ప్రతిభావంతులపై ఫోకస్ పెట్టింది. ఈనేపథ్యంలో హెచ్ 1 బీ వీసాదారులను లక్ష్యంగా చేసుకుంది. వారికి ఇచ్చే నియామకాలను పెంచింది. ఈ ఏడాది తొలి రెండు క్వార్టర్ లలో 1200మంది హెచ్ 1 బీ విభాగం కింద ఉద్యోగులను తీసుకునే అవకాశం ఉంది. దీనికి సంబంధించి అనుమతులను అమెరికా ప్రభుత్వం నుంచి పొందింది.అమెరికాకు హెచ్ 1 బీ వీసాదారులను భారత్ అధికంగా అందిస్తోంది. గత ఏడాది ఈ కంపెనీ హెచ్ 1బీ వీసాదారుల కేటగిరీలో వేయి మందికి ఉద్యోగాలు కల్పించింది ఎన్ వీడియా. ఈ ఏడాది భారీగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. హెచ్1 బీ వీసాదారుల్లో 70 శాతం మంది ఉద్యోగాలు పొందుతున్నారు. ఆ వీసా కింద ఉద్యోగాలు కల్పించే స్థాయి పెరిగితే భారతీయుల పంట పండినట్టే.ఎన్విడియా నియామకాలను జోరుగా పెంచుతోంది. ఇంజనీరింగ్, ఏఐ విభాగాలలో భారీగా ఉద్యోగులను భర్తీ చేస్తోంది. భారీగా వేతనాలు కూడా ఇస్తోంది. ఒక ఇంజనీర్ కు ఏకంగా 3.72 కోట్లు, రీసెర్చ్ శాస్త్రవేత్తకు రూ.3.39 కోట్లు, ప్రొడక్ట్ మేనేజర్ కు రూ.3.61 కోట్లు, హార్డ్ వేర్ ఇంజనీర్ మేనేజర్లకు రూ. 3.50 కోట్లు, డైరక్టర్ స్థాయి వ్యక్తులకు రూ. 4.64 కోట్ల దాకా ఇస్తోంది. స్టాక్ గ్రాంట్లను, బోనస్ లు కూడా ఇస్తోంది.ముఖ్యంగా ఏఐ అల్గారిథంఇంజనీర్లు, ప్రిన్సిపల్ సిస్టమ్ సాఫ్ట్ వేర్ ఇంజనర్లకు రూ.4 కోట్లకు పైగా వేతనాలు ఇస్తోంది. కస్టమర్ ఫేజింగ్, క్లౌడ్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్, చిప్ డిజైన్, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ వంటి విభాగాలలో ఉద్యోగాలను భర్తీ చేస్తోంది ఎన్వీడియా.

# ఎయిర్ పోర్టు తరహాలో రైల్వేస్టేషన్

హైదరాబాద్, జూన్ 5, ప్రయాణికులకు ఆకర్షణీయమైన, సకల సౌకర్యాలతో కూడిన ప్రయాణ అనుభూతిని అందించేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రపంచస్థాయి ప్రమాణాలతో రెడీ అవుతోంది. దక్షిణ మధ్య రైల్వే అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పునరాభివృద్ధి పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించిన తాజా పురోగతి ఫోటోలు, వివరాలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి బుధవారం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కేవలం ఒక రవాణా కేంద్రంగానే కాకుండా.. భవిష్యత్ అవసరాలను తీర్చే ఒక భారీ అంతర్జాతీయ హబ్‌గా మారుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.ఈ ఆధునిక రైల్వే గేట్‌వే తెలంగాణ ప్రగతికి ప్రతిరూపమన్నారు. ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో భాగమే ఈ సికింద్రాబాద్ స్టేషన్ మేకోవర్ అని చెప్పారు. స్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టును మొత్తం రూ.714.73 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. రాత్రింబవళ్లు జరుగుతున్న ఈ పనులు ప్రస్తుతం 64 శాతానికి పైగా పూర్తయ్యాయని చెప్పారు. ప్రయాణికుల రాకపోకలకు వీలుగా విశాలమైన ప్రవేశ ద్వారాలు, సరికొత్త వెయిటింగ్ హాళ్లు రూపుదిద్దుకున్నాయి. రైళ్ల కోసం వేచి ఉండే ప్రయాణికులకు ఎయిర్‌పోర్టు తరహా అనుభూతిని ఇచ్చేలా అత్యాధునిక ఎయిర్‌కాన్‌కోర్స్ నిర్మాణం చివరి దశకు చేరుకుంది.స్టేషన్‌ను ఆధునికీకరించే క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం కింది ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగుల ప్రయాణం సులభతరం చేసేందుకు స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వాహనదారుల పార్కింగ్ ఇబ్బందులను శాశ్వతంగా తొలగించేందుకు అధునాతన మల్టీలెవెల్ కార్ పార్కింగ్ వ్యవస్థను సిద్ధం చేస్తున్నారు. రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణికులు నేరుగా మెట్రో స్టేషన్‌కు చేరుకునేలా అత్యాధునిక స్కైవాక్‌ల నిర్మాణం జోరుగా సాగుతోంది. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టేషన్ ప్రాంగణంలో భారీగా ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికుల రక్షణ కోసం స్టేషన్ అంతటా అధునాతన హై-డెఫినిషన్ సీసీటీవీ కెమెరాలు అమరుస్తున్నారు.

ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే కొన్ని విభాగాలు పూర్తిగా అందుబాటులోకి వచ్చాయి.

ప్రయాణికుల రద్దీని క్రమబద్ధీకరించడానికి నిర్మించిన తాత్కాలిక బుకింగ్ కార్యాలయం, ప్రయాణికుల రక్షణను పర్యవేక్షించే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నూతన భవన నిర్మాణాలు వంద శాతం పూర్తయ్యాయి. వీటితో పాటు స్టేషన్‌కు దక్షిణం వైపున నిర్మిస్తున్న ప్రధాన అప్రోచ్ రోడ్డు పనులు కూడా విజయవంతంగా ముగిశాయి. ఈ పునరాభివృద్ధి పనులన్నీ త్వరలోనే పూర్తికానుండటంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దేశంలోనే వన్-ఆఫ్-ది బెస్ట్ ఐకానిక్ స్టేషన్‌గా నిలవబోతోంది.

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు

హైదరాబాద్, జూన్ 5, రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన అధికారికంగా జరిగింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు. విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది. కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. ఉమ్మడి రాష్ట్రపరంగా దక్షిణాది రాష్ట్రాల్లో వెనుకబాటు కనిపించినా.. రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి. ఇక రాజకీయంగా సైతం తనదైన మార్కు చాటుకున్నాయి రెండు రాష్ట్రాలు. రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు. అయినా సరే తన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు.రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అనుభవజ్ఞులకు ప్రాధాన్యమిచ్చారు. ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో కెసిఆర్ కు ఛాన్స్ ఇచ్చారు. రాజధాని లేని ఏపీని చంద్రబాబు అయితేనే అభివృద్ధి చేయగలరని ప్రజలు ఆశించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ ను గుర్తించి.. అదే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలరని భావించి అవకాశం కల్పించారు. అయితే ఏపీలో ఐదేళ్లకే అధికార మార్పిడి చేశారు. తెలంగాణలో మాత్రం కెసిఆర్ కు తొమ్మిదేళ్లపాటు అవకాశం కల్పించారు. మూడోసారి ఛాన్స్ ఇవ్వకపోగా.. ఏపీలో చంద్రబాబుకు మాత్రం రెండో ఛాన్స్ ఇచ్చి బ్యాలెన్స్ చేశారు.

తెలంగాణకు విద్యుత్ సమస్యలు, ఆంధ్రకు ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని ఎక్కువ మంది అంచనా వేశారు. కానీ ఆ సమస్యలన్నింటినీ రెండు రాష్ట్రాలు అధిగమించాయి అని చెప్పవచ్చు. ఉమ్మడి రాష్ట్రపరంగా వెనుకబాటు ఉన్నా.. విభజిత రాష్ట్రాలుగా మిగతా దక్షిణాది రాష్ట్రాలకు గట్టి పోటీ ఇచ్చాయి.ఏపీలో మధ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు ప్రజలు. తెలంగాణలో రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ఛాన్స్ కల్పించారు. ఇలా రాజకీయంగా కూడా బ్యాలెన్స్ చేశారు ఉభయ రాష్ట్రాల ప్రజలు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పుష్కర కాలంలోనే అంతరం పోయింది. మళ్లీ పాత రోజులు మాదిరిగానే సోదర భావం పెరిగింది. పారిశ్రామికంగా తెలంగాణ అభివృద్ధి సాధించగా.. ఏపీ కూడా నవనిర్మాణ దిశ గా అడుగులు వేసింది. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మధ్య కొన్ని రకాల విభజన సమస్యలు ఉండిపోయాయి. చంద్రబాబు, కెసిఆర్ సమయంలో జరగలేదు. కెసిఆర్ కు మిత్రుడైన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మోక్షం కలగలేదు. కానీ ఇటు చంద్రబాబు, అటు రేవంత్ వచ్చిన తర్వాత మాత్రం పురోగతి పెరిగింది. రాష్ట్ర విభజనతో ఏపీ ప్రజలు బాధపడ్డారు మొదట్లో. కానీ పుష్కరకాలం తర్వాత మాత్రం మంచిదే అన్న అభిప్రాయానికి వచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రారంభంలో సంబరపడ్డారు. కానీ ఇప్పుడు ఉమ్మడిగా ఉంటేనే కొంత కలిసి వచ్చేదేమో అనే రీతిలో ఆలోచన చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్ అనేది అక్కడి ప్రజల్లో తగ్గింది. ఆ సెంటిమెంట్తో రాజకీయాలు చేసిన పార్టీల హవా కూడా తగ్గింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి. ప్రజల ఆకాంక్ష కూడా అదే.

# గ్రేటర్ ఎన్నికల కోసం త్రిశూల వ్యూహం

సికింద్రాబాద్, జూన్ 5, హైదరాబాద్ వేదికగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభకు పర్మిషన్ నిరాకరణ.. ఆ తర్వాత జరిగిన హైడ్రామా టాలీవుడ్ యాక్షన్ సినిమాను తలపిస్తోంది. పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, నేతలు ఊహించని స్థాయిలో అగ్రెసివ్‌గా దాడికి దిగడం వెనుక.. కేవలం ఒక ప్రెస్ మీట్ వివాదం మాత్రమే లేదు. దీని వెనుక వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికలను ప్రభావితం చేయగల అత్యంత లోతైన త్రిశూల వ్యూహం దాగి ఉందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఒక ఇండోర్ మీటింగ్ పెట్టుకుంటే.. దానికి పర్మిషన్ నిరాకరించడమే కాకుండా, గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్ వంటి వారు ప్రెస్ మీట్లు పెట్టి పవన్‌ను తెలంగాణ వ్యతిరేకి గా ప్రొజెక్ట్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కాంగ్రెస్ ఇంతలా రియాక్ట్ అవ్వడం వెనుక ఒక స్పష్టమైన ఫియర్ సైకాలజీ కనిపిస్తోంది. పవన్ వెనుక కేంద్రంలోని బీజేపీ పెద్దల హస్తం ఉందనేది కాంగ్రెస్ అనుమానం. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం బీజేపీకి కష్టమే అయినా.. అదే బీజేపీకి పవన్ కల్యాణ్ గ్లామర్, గ్రేటర్ హైదరాబాద్‌లోని సెటిలర్ల ఓట్లు జతకలిస్తే సమీకరణాలు తారుమారవుతాయని కాంగ్రెస్ భయపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే పోటీ చేసినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. కానీ, అప్పటి పరిస్థితి వేరు, ఇప్పటి పరిస్థితి వేరు. నాడు ఏపీలో పవన్ కల్యాణ్ కేవలం ఒక నేత మాత్రమే. కానీ నేడు ఏపీలో డిప్యూటీ సీఎంగా పవన్ ఇక్కడికి వచ్చారు. ఆయన గ్రాఫ్ ఇప్పుడు పీక్స్‌లో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 30 నుంచి 40 శాతం ఉన్న ఆంధ్రా సెటిలర్లు, కమ్మ-కాపు సామాజికవర్గాలు, యువతలో పవన్‌కు ఉన్న క్రేజ్.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందుకే, పవన్‌కు ఇక్కడ స్పేస్ ఇవ్వకూడదని కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది.ఈ వివాదంలో అత్యంత ఆసక్తికరమైన మలుపు.. పవన్ కల్యాణ్ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్‌ను కడిగిపారేస్తూనే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ప్రశంసలు కురిపించడం. కేసీఆర్ ఒక గొప్ప సంస్కృతి గల నాయకుడని, ఆయన ఎప్పుడూ ఆంధ్రా ప్రజలను అగౌరవపరచలేదని పవన్ సర్టిఫికేట్ ఇచ్చారు.

దీనికి తగ్గట్లుగానే కేటీఆర్.. పవన్ కల్యాణ్ విషయంలో ప్రజాస్వామికంగా స్పందించారు. గతంలోనూ జనసేన పోటీ చేసిందని గుర్తు చేశారు.

పవన్‌ను నేరుగా విమర్శించకుండా చాలా జాగ్రత్త పడ్డారు. పవన్ కల్యాణ్ పట్ల బీఆర్ఎస్ సాఫ్ట్ కార్నర్ మెయింటైన్ చేయడం వెనుక భవిష్యత్తు పొలిటికల్ ఫ్రెండ్‌షిప్ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

అలాగే పవన్ కూడా తనకు కేటీఆర్ మంచి స్నేహితుడని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహం చాలా స్పష్టంగా ఉంది. పవన్ కల్యాణ్‌కు బీఆర్ఎస్, బీజేపీ జతకట్టకుండా ఉండాలంటే.. ముందుగా పవన్‌ను తెలంగాణ అస్తిత్వానికి శత్రువు గా చిత్రించాలి. తెలంగాణ ఎవరి అయ్య జాగీరు కాదు అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని.. ఆయన తెలంగాణ అమరవీరులను, గద్దర్ వంటి ఐకాన్లను అవమానించారంటూ కాంగ్రెస్ సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్ గనుక పవన్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తే.. అప్పుడు బీఆర్ఎస్‌ను కూడా తెలంగాణ ద్రోహి గా ముద్ర వేసి, సెంటిమెంట్‌తో పొలిటికల్ మైలేజ్ పొందాలనేది రేవంత్ రెడ్డి మార్క్ స్కెచ్ అనుకోవచ్చు.రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా మారిన పరిణామాలతో.. వచ్చే అసెంబ్లీ లేదా గ్రేటర్ ఎన్నికల నాటికి బీజేపీ + బీఆర్ఎస్ + జనసేన కూటమిగా ఏర్పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జగన్‌ను గద్దె దించడానికి మూడు భిన్న ధ్రువాలు ఎలాగైతే కలిసాయో.. రేపు తెలంగాణలో రేవంత్ రెడ్డిని గద్దె దించడానికి బీజేపీ-జనసేనతో బీఆర్ఎస్ జతకట్టే అవకాశాలను కొట్టిపారేయలేం.ఏది ఏమైనప్పటికీ, పవన్ కల్యాణ్ హైదరాబాద్ ఎంట్రీతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ చేస్తున్న అగ్రెసివ్ అటాక్.. పవన్‌ను వెనక్కి నెట్టడం పక్కన పెడితే, ఆయనను తెలంగాణ పాలిటిక్స్‌లో మరింత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మార్చేసింది.

పవన్ వెనుక ఉన్న బీజేపీ వ్యూహాలు, బీఆర్ఎస్ వేస్తున్న అడుగులు చూస్తుంటే.. మున్ముందు తెలంగాణలో ఊహించని పొలిటికల్ ఈక్వేషన్లు తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

# చాపకింద నీరులా మజ్లీస్

హైదరాబాద్, జూన్ 5, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు ముందే వాతావరణం హీటెక్కింది. గ్రేటర్ ను సొంతం చేసుకోవాలని అన్ని పార్టీలూ ప్రయత్నిస్తున్నాయి. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ప్రధానంగా పోటీ పడుతున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు మూడు పార్టీలు ఎవరి ఎత్తుగడలు వారు వేస్తున్నారు. మరొకవైపు ఈ ఎన్నికల్లో తాము కింగ్ మేకర్ అవుతామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఎంఐఎం అధికార కాంగ్రెస్ పార్టీతో లోపాయి కారీ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లోని పాతబస్తీలో ఎక్కువ స్థానాలు గెలిచి తాము కీలకంగా మారాలన్నది ఎంఐఎం ఆలోచన.గతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినప్పటికీ ఎంఐఎం ఒకే విధానాన్నిఅమలు చేస్తుంది. ఎంఐఎం రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతో పరోక్ష పొత్తు పెట్టుకుంటుంది. గ్రేటర్ ఎన్నికల్లో మాత్రం అధికార పార్టీకి మద్దతుగా నిలుస్తూ కీలకమైన పదవులు పొందుతుంది. మేయర్ పదవి ఎటూ దానికి దక్కదు కాబట్టి.. మిగిలిన కీలక పదవులపై పతంగి పార్టీ కన్నేసింది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎంఐఎం ఇదే స్ట్రాటజీని వాడింది. నాడు బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీలో కీలక మైన పదవులను పొందడంలో అది సక్సెస్ కాగలిగింది.2023 లో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో ఎంఐఎం కూడా తన రూటును మార్చుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తుంది. త్వరలో జరిగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలలోనూ ఎంఐఎం తో కాంగ్రెస్ పరోక్ష పొత్తు పెట్టుకుంటుంది. అందుకే ఇటీవల పాతబస్తీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మంత్రులు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు పలువురు పర్యటించారు. పాతబస్తీ మాత్రమే కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో ఎంఐఎం ఓటు బ్యాంకు ఉండటంతో కాంగ్రెస్ కూడా దాని మద్దతును తీసుకునేందుకు, లోపాయి కారీ అవగాహన కుదర్చుకునే అవకాశాలున్నాయి. మొత్తం మీద ఎంఐఎం మాత్రం ప్రతి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల సమయంలో కీలకంగా మారేందుకు చేసే ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఈ సారి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## గాదె సాయికృష్ణ ఏమయ్యాడు...?

విజయవాడ పాత నేరస్తుడు గాదె సాయి కృష్ణా మిస్సింగ్ వ్యవహారం కలకలం రేపుతోంది. హై కోర్టులో సాయికృష్ణ తల్లి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పై విచారణ జరిపిన జస్టిస్ హరిహరనాథ శర్మ, జస్టిస్ సురేష్ రెడ్డిల ధర్మాసనం 10రోజుల్లోగా సాయికృష్ణ ఆచూకీ కనిపెట్టాలని ఏపీ పోలీసుల్ని ఆదేశించింది.విజయవాడ కృష్ణలంకకి చెందిన గాదె సాయికృష్ణ మీద 22కేసులు ఉన్నాయి. 2012లో బాల నేరస్తుడిగా విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ రికార్డుల్లోకి తొలిసారి సాయికృష్ణ ఎక్కాడు. 2015 లో సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ కేసులో అరెస్టు అయ్యాడు. ఆ తర్వాత వరుసగా కేసుల్లో ఇరుక్కుంటూ చివరకి రౌడీ షీటర్ అయ్యాడు.గొడవలు, అల్లర్లు, చోరీలు, గంజాయి కేసు, పోక్సో కేసు, హత్య కేసు సహా పలు నేరాల్లో పాల్గొన్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం నాలుగు కేసులు దర్యాప్తులో ఉన్నాయి. మరో నాలుగు కోర్టు విచారణలో ఉన్నాయి. నాలుగు కేసుల్లో నేరం రుజువైంది. మరికొన్ని రాజీ పడ్డారు.2025 నుంచి కోర్టు కేసుల విచారణకు హాజరు కావడం లేదు. దీంతో నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉన్నాయి.విజయవాడ పోలీసుల నిఘా పెరగడంతో గత ఏడాది జగ్గయ్యపేట మకాం మార్చాడు. అక్కడ రూమ్మేట్ తో తలెత్తిన వివాదంలో అతడిని హత్య చేసి జైలుకు వెళ్ళాడు. బెయిల్ మీద బయటకు వచ్చాక మకాం మార్కాపురం మార్చాడు. ఈ క్రమంలో మే 6,7 తేదీల్లో సాయి కృష్ణను విజయవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అతని తల్లి ఆరోపిస్తోంది. సాయి కృష్ణా ఆచూకీ తెలుసుకునే క్రమంలో ఆమె ఫోన్ స్వాధీనం చేసుకుని దాని ద్వారా అతని ఆచూకీ కనిపెట్టారని, ఆ తర్వాత ఆమె ఫోన్ వెనక్కి ఇచ్చేసిన పోలీసులు, మార్కాపురంలో ఉంటున్న సాయి కృష్ణను అదుపులోకి తీసుకున్నట్టు కోర్టు పిటిషన్ లో పేర్కొన్నారు. బాబూరావు, మురళీ అనే సిబ్బంది అదుపులోకి తీసుకున్నారని కోర్టు లో దాఖలు చేసిన పిటిషన్ లో పేర్కొంది.సాయి కృష్ణా ఆచూకీ తెలియక పోవడంతో అతని తల్లి గత నెలలో విజయవాడ బార్ అసోసియేషన్ ను ఆశ్రయించింది.

# ఎలక్ట్రిక్ బస్సుల్లో ఉద్యోగ అవకాశాలు

హైదరాబాద్, జూన్ 5, హైదరాబాద్ మహానగరంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య రోజురోజుకూ విస్తరిస్తుండటంతో, ఉపాధి కోసం నగరానికి వచ్చే యువతకు సరికొత్త అవకాశాలు లభిస్తున్నాయి. ప్రస్తుతం మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, హయాత్‌నగర్, రాణిగంజ్ డిపోల పరిధిలో నడుస్తున్న 440 ఎలక్ట్రిక్ బస్సుల కోసం నిబంధనల ప్రకారం సుమారు 1100 మంది డ్రైవర్లను నియమించారు. వీరిలో అత్యధికులు సంగారెడ్డి, వికారాబాద్, సిద్దిపేట, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి పొరుగు జిల్లాల నుండి వచ్చిన వారే కావడం విశేషం. ఉపాధి లభించడంతో వీరంతా కూకట్‌పల్లి, బాలానగర్, ఉప్పల్, ఎల్బీనగర్, మియాపూర్ డిపోల పరిసర ప్రాంతాల్లోనే తమ కుటుంబాలతో కలిసి స్థిరపడ్డారు.ఇటీవల కూకట్‌పల్లి డిపోలో కొత్తగా ప్రారంభించిన 60 బస్సుల కోసం నియామక ప్రక్రియ చేపట్టగా, మరో 150 మందికి ఉపాధి లభించింది. రాబోయే రెండు సంవత్సరాలలో గ్రేటర్ పరిధిలోకి 2 వేలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే డ్రైవింగ్ రంగంతో పాటు ఇతర విభాగాలలో దాదాపు మరో 5 వేల మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.ఈ ఉద్యోగాలకు ఎంపిక కావాలంటే అభ్యర్థులకు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండటంతో పాటు, డ్రైవింగ్‌లో కనీసం 18 నెలలు లేదా అంతకంటే ఎక్కువ అనుభవం తప్పనిసరి. అర్హత సాధించిన డ్రైవర్లకు హకీంపేట కేంద్రంలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ ఎంపికైన వారికి జిల్లాలతో పోలిస్తే మెరుగైన జీతం, జీరో యాక్సిడెంట్ అలవెన్స్ , ఇతర సదుపాయాలు కల్పిస్తుండటంతో ప్రవాసులు ఇక్కడే స్థిరపడటానికి ఆసక్తి చూపుతున్నారు.

ఇతర విభాగాలలోనూ అవకాశాలు..

వలం డ్రైవర్లు మాత్రమే కాకుండా టెక్నీషియన్, మెకానిక్, ఛార్జింగ్ స్టేషన్ ఆపరేటర్, మేనేజ్‌మెంట్ (నిర్వహణ) విభాగాలలో కూడా పెద్ద సంఖ్యలో కొలువులు లభిస్తున్నాయి. ఎలక్ట్రిక్ బస్సులకు ప్రత్యేకమైన బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ విడిభాగాలు ఉంటాయి. కాబట్టి ఈ తరహా వాహనాల సర్వీసింగ్‌లో నైపుణ్యం ఉన్న నిపుణులకు మార్కెట్లో ప్రాధాన్యత , జీతాలు పెరుగుతున్నాయి.గ్రేటర్ పరిధిలోని ఆరు డిపోలలో ఇప్పటికే ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, రాబోయే రోజుల్లో మరిన్ని డిపోలలో ఈ వసతులను విస్తరించనున్నారు. ఈ మౌలిక సదుపాయాల కల్పన , పర్యవేక్షణ కోసం అనుభవజ్ఞులైన నిపుణులను ఆర్టీసీ అధికారులు నియమించుకుంటున్నారు.

# పెన్షన్ల పథకంలో కీలక సంస్కరణలు

హైదరాబాద్, జూన్ 5, తెలంగాణలో అమలవుతున్న చేయూత సామాజిక భద్రతా పెన్షన్ల వ్యవస్థలో ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ము పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చేందుకు నగదు చెల్లింపుల విధానాన్ని క్రమంగా నిలిపివేసి, నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు చేయూత పథకం ద్వారా ప్రతి నెలా ఆర్థిక సహాయం పొందుతున్నారు. అయితే ఇప్పటికీ సంఖ్యలో లబ్ధిదారులకు నగదు రూపంలోనే పెన్షన్లు అందుతున్నాయి. గ్రామ స్థాయిలో అధికారులు, పోస్టల్ వ్యవస్థ ద్వారా ఈ పంపిణీ జరుగుతోంది. ఈ ప్రక్రియలో ఆలస్యాలు, అవకతవకలు, మధ్యవర్తుల జోక్యం వంటి అంశాలపై ప్రభుత్వం వద్దకు అనేక ఫిర్యాదులు చేరినట్లు తెలుస్తోందిముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు పెన్షన్ కోసం పోస్టాఫీసులు లేదా పంపిణీ కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, కొన్ని చోట్ల సాంకేతిక సమస్యలు, రికార్డుల లోపాలు కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పెన్షన్ పంపిణీ వ్యవస్థను పూర్తిగా డిజిటల్ మోడ్‌లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కొత్త విధానం కింద నగదు రూపంలో పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారుడికి బ్యాంకింగ్ సౌకర్యం కల్పించనున్నారు. అవసరమైన వారికి పోస్టల్ బ్యాంకు లేదా ఇతర బ్యాంకు ఖాతాలు తెరవడం, వాటిని ఆధార్‌తో అనుసంధానం చేయడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది.ఇకపై ప్రభుత్వం విడుదల చేసే పెన్షన్ మొత్తం నేరుగా లబ్ధిదారుడి వ్యక్తిగత ఖాతాలో జమ అవుతుంది. దీంతో ఎవరిపైనా ఆధారపడకుండా, వారికి అనుకూలమైన సమయంలో ఏటీఎంలు, బ్యాంకులు లేదా ఇతర డిజిటల్ బ్యాంకింగ్ సేవల ద్వారా సొమ్మును పొందే అవకాశం ఉంటుంది. మరోవైపు కొత్త పెన్షన్ల మంజూరులో కూడా ప్రభుత్వం కొన్ని మార్పులు తీసుకురానుంది. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలుస్తోంది. అలాగే ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్, సామాజిక-ఆర్థిక సర్వే వివరాలను అనుసంధానం చేసి అర్హుల జాబితాను మరింత కచ్చితంగా రూపొందించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల వివరాల ధృవీకరణ కోసం 'లైవ్ అథెంటికేషన్' ప్రక్రియ కొనసాగుతోంది. అర్హుల గుర్తింపు పూర్తయిన తర్వాత కొత్త వ్యవస్థను దశలవారీగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయితే రాబోయే నెలల్లోనే పెన్షన్ సొమ్ము నేరుగా ఖాతాల్లో జమయ్యే విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.ఈ నిర్ణయంతో పెన్షన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు, అవినీతి అవకాశాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

అదే సమయంలో లబ్ధిదారులకు సకాలంలో డబ్బులు చేరడం, మధ్యవర్తుల జోక్యం తగ్గడం, ప్రభుత్వ నిధుల వినియోగంపై మెరుగైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో తెలంగాణలో సామాజిక భద్రతా పథకాల అమలులో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్టే అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దంచికొట్టిన వర్షం.. తడిసి ముద్దైన వరి ధాన్యం కుప్పలు

కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో భారీ వర్షానికి ధాన్యం తడిసిపోయింది. వర్షాకాలం మొదలవుతున్న ఇంకా కల్లల్లోనే వరికుప్ప ధాన్యాలు మిగిలిపోయాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వరదనీటిలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## పవన్ కళ్యాణ్.. అసలు ఎవరు ? ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్ అసలు పవన్ కళ్యాణ్ ఎవరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ ఏపీ రాజధానిని సరిగ్గా నిర్మించడానికి చేత కాని నువ్వు.. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తావా అని నిలదీసారు. తెలంగాణ ఏర్పడిందని బాధ పడి 11 రోజులు అన్నమే తినని నువ్వు.. మా రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తవా అని ప్రశ్నించారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను.. కేసీఆర్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచేలా పునర్నిర్మాణం చేశారని అన్నారు.

## రైలు ఇంజన్ పై రాళ్ల దాడి? లోకో పైలట్ కు గాయాలు

ఒంగోలు ఏపీలో దారుణం జరిగింది. కదులుతున్న రైలు ఇంజన్పై రాళ్ల దాడి జరిగింది. ఘటనలో సీనియర్ అసిస్టెంట్ లోకో పైలట్కు తీవ్ర గాయాలతో రక్తస్రావం జరిగింది.

న్యూఢిల్లీ నుండి చెన్నై వెళ్తున్న రైలు నంబర్ 12616, సింగరాయకొండ ప్రాంతం గుండా వెళ్తుండగా కొందరు గుర్తుతెలియని దుండగులు ఇంజన్ (లోకో)పై దాడి చేసారు. దాడిలో డ్యూటీలో ఉన్న సీనియర్ అసిస్టెంట్ లోకో పైలట్ జయరామ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే రైలు సమీపంలోని స్టేషన్లో నిలిపివేసి, చికిత్స నిమిత్తం జయరాం ను ఆసుపత్రికి తరలించారు.

# విశాఖలో సైకిల్ తొక్కిన సీఎం చంద్రబాబు



విశాఖపట్నం సీఎం చంద్రబాబు ఏయూ క్యాంపస్ నుంచి నోవోటెల్ హోటల్ వరకు సైకిల్ పై వెళ్లారు. ముఖ్యమంత్రితో పాటు సైకిల్ ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గోన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవరం సందర్భంగా విశాఖ వీధుల్లో సైకిల్ ర్యాలీ ముఖ్యమంత్రి చెపట్టారు. తిరుగు ప్రయాణంలో కూడా సైకిల్ మీదే హెలీప్యాడ్ కు సీఎం చంద్రబాబు వెళ్లారు.

## మిర్యాలగూడలో ఘోర ప్రమాదం.. షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ పేలి ముగ్గురు మృతి

మిర్యాలగూడలో విషాదం నెలకొంది. షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ పేలి ముగ్గురు మృతి చెందారు. కలాల్వాడలో ఇంట్లో నిద్రిస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. మృతులు అమ్మమ్మ చంద్రమ్మ(50), మనవడు లక్ష్మణ్(17),మనవరాలు ప్రణతి(14). ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారుఉ. మూడు మృతదేహాలు గుర్తించారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వన్ టౌన్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## 'అమ్మ పేరుతో మొక్క'.. పవన్ కళ్యాణ్ గ్రీన్ మెసేజ్..!

అమరావతి 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' సందర్భంగా.. మూలపాడు బటర్ఫ్లై పార్క్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మొక్క నాటారు. తల్లి అంజనా దేవి పేరిట 'తెల్ల పొణికి' మొక్క నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిప్యూటీ సీఎం సమక్షంలో, ఏకకాలంలో విద్యార్థులు 1,000 అంకుడు మొక్కలు నాటారు. కొండపల్లి బొమ్మల తయారీలో వినియోగించే 'తెల్ల పొణికి' మొక్కల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వామ్యం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి మృతి

సికింద్రాబాద్ జలమండలి కార్యాలయం వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కింద పడి బీటెక్ విద్యార్థి మృతి చెందాడు.జూబ్లీ బస్ స్టేషన్ నుండి ఉప్పల్ కు వెళ్తున్న క్రమంలో ఘటన చోటుచేసుకుంది.గురునానక్ కళాశాలలో బీటెక్ చదువుతున్న విశాల్ మదన్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో కొద్దిపాటి వర్షానికి రహదారి తడవడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బస్సు కిందికి వెళ్లడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన విశాల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. గోపాలపురం ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని అంబులెన్స్ లో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# గ్రేటర్ ఎన్నికల్లో కూటమి..?

హైదరాబాద్, జూన్ 5, తెలంగాణలో కొన్ని రోజులుగా పవన్ కళ్యాణ్ చుట్టూ రాజకీయాలు నడుస్తున్నాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు జనసేన తెలంగాణ రాష్ట్ర శాఖ నవ నిర్మాణ సభ ఏర్పాటు చేసింది. దానికి పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను ఆహ్వానించింది. అయితే అంతకుముందే నాగేశ్వర్ ఇష్యూ నడుస్తూ ఉండడం, ఇరు పక్షాల మధ్య వాదోపవాదనలు బలంగా నడుస్తూ ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సభకు పర్మిషన్ ఇవ్వలేదు. అటు హైకోర్టు కూడా ఈ సమావేశానికి అనుమతి నిరాకరించింది.అదే రోజు పవన్ కళ్యాణ్ తన ఇంట్లో ప్రెస్ మీట్ పెట్టి ఆవేశంగా మాట్లాడారు. తనను తెలంగాణలో అడుగు పెట్టనివ్వబోమని హెచ్చరిస్తున్నారని, ఇదేమైనా వాళ్ల అయ్య జాగీరా అని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ తెలంగాణపై దృష్టి పెట్టాలనే ఆలోచన రాలేదని, కానీ తెలంగాణలో కూడా పోటీ చేయాలని ఇప్పుడు నిర్ణయించుకున్నానని ప్రకటించారు. ఈ ప్రకటన తెలంగాణ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది.పవన్ కళ్యాణ్ తెలంగాణపై ఫోకస్ చేయడం వెనుక కాంగ్రెస్ హస్తం ఉందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. రేవంత్ రెడ్డి కోసమే పవన్ కళ్యాణ్ ఇలా పని చేస్తున్నారని చెప్తోంది. అయితే పవన్ కళ్యాణ్ పై యుద్ధ భేరి మోగించారు కాంగ్రెస్ నేతలు. బీఆర్ఎస్ కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలే పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకుంటున్నారు. జనసైనికుల్లో ఆగ్రహం రావడానికి కాంగ్రెస్ నేతల మాటలే కారణం.అయితే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి లబ్ది చేకూర్చేందుకే పవన్ కళ్యాణ్ ఎంట్రీ ఇస్తున్నారని కొంతమంది అంచనా వేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సీమాంధ్ర ఓటర్లు పెద్ద ఎత్తున ఉన్నారు. ఇన్నాళ్లూ వాళ్లంతా బీఆర్ఎస్ వైపు నడిచారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి వాళ్ల ఓట్లను రాబట్టుకునేందుకు గట్టిగా ట్రై చేస్తున్నారు. అందులో భాగంగానే ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కూడా చేశారు. అయితే సీమాంధ్ర ఓట్లను పవన్ కళ్యాణ్ చీల్చ గలిగితే బీఆర్ఎస్ ఎక్కువగా నష్టపోతుందని అంచనా వేస్తున్నారు. ఆ ఓట్లు పవన్ కళ్యాణ్ పార్టీ లాక్కోగలిగితే, అంతిమంగా అది బీజేపీకి మేలు చేసే అవకాశం ఉండొచ్చని భావిస్తున్నారుబీజేపీ ఇప్పటికే తాము ఒంటరిగానే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని ప్రకటించింది. ఒకవేళ జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తే సీమాంధ్ర ఓటర్లు పెద్దఎత్తున ఆ కూటమి వైపు మళ్లొచ్చు. అప్పుడు బీఆర్ఎస్ ఎక్కువ నష్టపోతుంది. కాంగ్రెస్ కొంతమేర కోల్పోవచ్చు. ఈ చీలికలో బీజేపీకి లబ్ది చేకూరవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీజేపీకి లబ్ది చేకూర్చేందుకే పవన్ కళ్యాణ్ తెలంగాణపై కన్నేశారని భావిస్తున్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గని శెట్టి.




పరవాడ. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో సిఐటియు ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడుకుందాం, పర్యావరణాన్ని పరిరక్షించండి నినాదాలు చేస్తూ ఐటీసీ జంక్షన్ నుండి టొరంటో ఫార్మా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రకృతిపై మనకి ఎంత హక్కు ఉందో దీనిని పరిరక్షించవలసిన బాధ్యత కూడా అంతకుమించి ఉందని ప్రకృతి స్ఫూర్తితో, వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం ప్రజలంతా ప్రకృతిని కాపాడాలని కాపాడుకోవడానికి మనం అందరం ఉద్యమించాలని గని శెట్టి పిలుపునిచ్చారు. పరవాడ ఫార్మా పరిశ్రమల నుండి విడుదల అవుతున్న వ్యర్థ రసానికి జలాలను చెరువుల్లోకి కాలువల్లోకి గడ్డల్లోకి విడుదల చేయడం వలన భూగర్భ జలాలను నాశనం అవుతున్నాయని మరోవైపు అనేక జీవరాసులు కాలుష్యం వలన నాశనం అవుతున్నాయని దీని కాపాడవలసిన ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు నిబంధనలను గాలికి వదిలేస్తున్నారని గని శెట్టి అన్నారు. సముద్రంలో ఏ విధమైన శుద్ధి చేయకుండా ఫార్మా గద్ద రసాన్నిక జలాలను విడుదల చేయడం వలన సముద్రంలో విలువైన జీవరాసులు నాశనం అవుతున్నాయని దీని పరిరక్షించడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు సక్రమమైన పద్ధతుల్లో పర్యవేక్షణ లేకపోవడం వలన ఢిల్లీ తర్వాత భారతదేశంలో పరవాడ ప్రాంతం తీవ్రమైన కాలుష్యంలో చిక్కుకున్నదని ఉందని గన్ శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఫార్మా పరిశ్రమలో ప్రతి ఆరు నెలలకి ఆడిట్ నిర్వహించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యాలపై ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆయన కఠినమైన చర్యలు తీసుకొని కాలుష్యం అరికట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే పోతి నాయుడు, చిన్నారావు, సత్తిబాబు, అప్పారావు, కృష్ణ, దారా బాబు తదితరులు పాల్గొన్నారు

## మైలవరం లో పవన్ కళ్యాణ్ పర్యటన

మైలవరం ఇబ్రహీంపట్నం మూలపాడు బటర్ఫ్లై పార్క్కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. అయనకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జనసేన ఇంఛార్జి అక్కల గాంధీ తదితరులు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు ఎమ్మెల్యే వసంత. వివిధ శాఖల అధికారులు, స్థానిక జనసేన నాయకులు స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైకిలింగ్ అనేది జీవన విధానం కావాలి

### ఏయూ క్యాంపస్ బయో డైవర్సిటీ పార్కుగా రూపాంతరం చెందాలి.

### మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం పచ్చదనం, పర్యావరణానికి ఏయూ క్యాంపస్ ఆదర్శంగా మారాలి. నెట్ జీరో క్యాంపస్ గా ఏయూను తీర్చిదిద్దాలని ఆదేశించాను. ఎంతో విశిష్టమైన ప్రముఖులను ఏయూ తయారు చేసింది.

ఎండలు విపరీతంగా పెరిగాయి.. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. ఓవైపు విపరీతమైన ఎండలు.. లేకుంటే తుఫానులు వస్తున్నాయి. సోలార్ ఎనర్జీ ఉత్పత్తి చేసుకోవాలి... ఏయూకు 450 ఎకరాల ల్యాండ్ ఉంది.ఖాళీ ప్రదేశాల్లో చెట్లు పెట్టాలి... బిల్డింగులపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

శుక్రవారం అయన ఏయూ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు.

చంద్రబాబు మాట్లాడుతూ క్యాంపస్కు అవసరమైన విద్యుత్ సోలార్ ద్వారానే వచ్చేలా చూడాలి. తిరుమలలో 89.5 శాతం గ్రీనరీ ఉంది. ఏయూ క్యాంపస్ బయో డైవర్సిటీ పార్కుగా రూపాంతరం చెందాలి. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చేపట్టాలి. వేస్ట్ నుంచి బయో గ్యాస్ ఉత్పత్తి చేసేలా చూడాలి. స్వచ్ఛ పథం కింద రీ-సైక్లింగ్కు పంపాలి. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లను వినియోగించుకోవాలి. వేస్ట్ వాటర్ మేనేజ్మెంట్ చేపట్టాలి. పీఎన్జీ, ఎలక్ట్రికల్ స్టవ్స్ ను వంటలకు వినియోగించుకోవాలి. నెట్ జీరో విధానం అమలు చేయడానికి ప్రొఫెసర్స్ టీం ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు ఏయూ క్యాంపస్ ఓ నాలెడ్జ్ హబ్ గా తయారు కావాలని అన్నారు.

నెట్ జీరో విధానం అమలు విషయంలో అన్ని విద్యా సంస్థలను గైడ్ చేసేలా ఏయూ అభివృద్ధి చేయాలి. యూనివర్శిటీ అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారు చేస్తున్నాం. యూనివర్శిటీ అభివృద్ధికి విద్యార్థులు భాగస్వాములుగా ఉండాలి. ఇవాళ పర్యావరణ దినోత్సవం.. ప్రజలకు అవగాహన పెంచేందుకు నేను సైకిల్ మీదే ప్రయాణిస్తాను.సైకిలింగ్ అనేది జీవన విధానం కావాలి. విశాఖలో ప్రత్యేకంగా సైకిలింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నాం.

5 కోట్ల సీడ్ బాల్స్తో గ్రీనరీ పెంచేలా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారు.

విశాఖలో 50 శాతం గ్రీనరీ పెంచేలా చర్యలు చేపడతున్నాం. విశాఖలో కాలుష్యాన్ని తగ్గించేందుకు పోర్టు దగ్గర నుంచి అన్ని వ్యవస్థల్లోనూ చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సైకిల్ తొక్కిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

గొల్లపూడి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సైకిల్ తొక్కారు. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు సైకిల్ తొక్కుతూ ఈ-సైకిళ్ల వాడకంపై అవగాహన కల్పించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు సైకిల్ వాడకం పెంచాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం, పర్యావరణం రెండూ బాగుంటాయని అన్నారు. సైకిల్ ర్యాలీ అనంతరం గొల్లపూడిలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. పర్యావరణ పరిరక్షణ భావి తరాలకు మనం ఇచ్చే కానుక అనన్నారు. పర్యావరణ దినోత్సవం ఒక్క రోజుకే పరిమితం కాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రిలో డాక్టర్ల ఆందోళన

సికింద్రాబాద్ రాష్ట్రంలో జరుగుతున్న వైద్యుల బదిలీలు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 38 నిబంధనలకు అనుగుణంగా జరగడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు గాంధీ హాస్పిటల్ లో ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. వైద్యులు, నర్సుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, బదిలీల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తూ జీవో 38లో పేర్కొన్న అన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా స్పౌస్ (భార్యాభర్తలు ఒకే ప్రాంతంలో లేదా సమీప ప్రాంతంలో పనిచేసే అవకాశం కల్పించే) ప్రమాణాలను, అలాగే ఇతర ప్రాధాన్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా, వైద్యులు సమర్పించిన రిక్వెస్ట్ బదిలీలను తక్షణమే మంజూరు చేయాలని, గుర్తింపు పొందిన తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులకు బదిలీల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఒఉఉఆం) కేంద్ర సంఘం కార్యవర్గం కూడా ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జీవో నెం. 38 నిబంధనలను పూర్తిగా అమలు చేసే వరకు సంఘం రాష్ట్ర కార్యవర్గ పదాధికారులు ఎవరూ బదిలీలకు సంబంధించిన ఆప్షన్ ఫారాలను సమర్పించబోరని స్పష్టం చేశారు. ప్రభుత్వం జీవో 38ను పూర్తిగా అమలు చేయకపోతే మరియు వైద్యుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేయవలసి వస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలను నిలిపివేయడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అందరూ నీటిని ఆదా చేయాలి

## ప్లాస్టిక్ ను నియంత్రించాలి. మంత్రి పొన్నం

హైదరాబాద్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్ లో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం నాడు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ,హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజులు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదు అని ఎవ్వరు అనుకోవద్దు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారు ఈరోజు కూడా మనము అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు.

భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరు విధిగా మొక్కను నాటాలని కోరుతున్నా. ఢిల్లీ కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది. హైద్రాబాద్ లో అలాంటి పరిస్థితి రావొద్దు అని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈవీ వాహనాలు వాడకం వల్ల పొల్యూషన్ తగించి పర్యావరణాన్ని కాపాడొచ్చు. రెండు వేల మొక్కలు ఈరోజు నాటే కార్యక్రమం జరుగుతుంది. భవిష్యత్ లో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది..అందరూ నీటిని ఆదా చేయాలి. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవు. ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి ఇంట్లో చెట్లు నాటుకోవాలి. ప్లాస్టిక్ ను నియంత్రించాలి. భూమిలో కలిసి పోయే వ్యర్థలను వాడితే మంచిది. నా నియోజకవర్గంలో హోటల్ లలో కూడా స్టీల్ గ్లాస్ లు వాడే విధంగా చర్యలు తీసుకున్నాను. నేను కూడా స్టీల్ గ్లాస్ వాడతాను. ప్లాస్టిక్ వాడొద్దు అని ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. కుటుంబంలో ఆస్తులు భవిష్యత్ తరాలకు ఇస్తారు..సమాజానికి ఏమి ఇచ్చావు అంటే మంచి నేచర్ ఇచ్చాము అని చెప్పగలగాలి. ఈ ప్రాంతంలో డంప్ యార్డ్ సమస్య నా దృష్టికి తీసుకువచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్లే ఈ డంప్ యార్డ్ సమస్యలు వస్తున్నాయి. ప్లాస్టిక్ వాడము అని ప్రతి ఒక్కరు ప్రమాణం చేసుకోవాలని అన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలి కవిత



హైదరాబాద్ అమీర్ పేట్ మైత్రివనం ఎదురుగా అగ్నిప్రమాదం జరిగిన షాపింగ్ కాంప్లెక్స్ ను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పరిశీలించి బాధితులను పరామర్శించారు. ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని చెప్పినా అధికారులు పట్టించుకోలేదని కవితకు బాధితులు వివరించారు.

కవిత మాట్లాడుతూ మిర్ పేట్ లో జరిగిన అగ్నిప్రమాదం సడెన్ గా జరిగింది కాదు. వెనుక వైపు ఉన్న మెస్ కారణంగా గతంలో షార్ట్ సర్క్యూట్ జరిగిందని చెబుతున్నారు. అగ్ని ప్రమాదం జరిగే పరిస్థితులు ఉన్నాయని మూడు నెలలుగా అధికారులకు చెబుతూనే ఉన్నారు. కానీ అధికారులు నిర్లక్ష్యం చేయటం కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.

అగ్నిప్రమాదం కారణంగా దాదాపుగా మూడు నుంచి నాలుగు కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగింది. ప్రమాదం జరిగిన గంట పావు వరకు కూడా ఫైరింజన్లు రాకపోవటం దారుణం. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఆలోచన చేయాలి. సరైన సమయానికి ఫైరింజన్లు వచ్చి ఉంటే ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేది. ప్రమాదం జరిగిన షాప్ వాళ్లందరికీ కూడా ఎన్ఓసీ లు ఉన్నాయి. వాళ్లందరికీ నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి. హైడ్రా వాళ్లు వచ్చి ఇన్ స్పెక్షన్ చేశారని చెబుతున్నారు. ఈ ఏడాది ఎండకాలంలో అగ్నిప్రమాదాలు జరగకుండా చేపట్టిన చర్యల కారణంగా మంచి ఫలితాలు వచ్చాయి. కానీ ఇంకా కూడా సీరియస్ గా ఈ అంశంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అదృష్టవశాత్తు ప్రమాదంలో ప్రాణనష్టం జరగలేదు. ఇలాంటి ప్రమాదాలు ఎప్పుడైనా జరగవచ్చు. కనుక అగ్ని ప్రమాదాలు జరగకుండా ఇలాంటి బిల్డింగ్ ఉన్న చోట ఇన్ స్పెక్షన్ చేయాలని అన్నారు.

# దేవ్ జీని పరామర్శించిన కవిత



మేడ్చల్ అనారోగ్యంతో బాధపడుతున్న మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ ని న తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత శుక్రవారం పరామర్శించారు. కొంపల్లిలోని ఒక హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దేవ్ జీ ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందిస్తున్న చికిత్స గురించి డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఎరువుల అమ్మకాల కు తీసుకువచ్చిన యాప్ ను రద్దు చేయాలి.

## రైతులు అడిగినన్ని ఎరువులు ఇవ్వాలి.!

.. రైతు సంఘం డిమాండ్. :రాష్ట్ర ప్రభుత్వము ఎరువులు అమ్మకాలకు తీసుకువచ్చిన యాప్ అత్యంత దుర్మార్గంగా ఉందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య అన్నారు. దీనిలో పెట్టిన టువంటి నిబంధనల వల్ల రైతులకు కొద్దిపాటి ఎరువులు కూడా దొరకవు అని ఆయన అన్నారు. ఆ ఎరువులు అధికార పక్షము, కూటమి నాయకులకు మాత్రమే తప్ప, సామాన్య ప్రజలకు రైతులకు దొరికే పరిస్థితి లేదని ఆయన ఆవేదన చెందినారు. గతంలో పత్తి కొనుగోలు చేయడానికి సీసీఐ వాళ్లు కపాస్ కిసాన్ యాప్ తీసుకురావడం వల్ల ఆ యాప్ లో పత్తి పండించిన రైతుల పేర్లు నమోదు కాక పత్తి అమ్ముకోలేక చాలామంది రైతులు అవస్థలు పడుతూ ప్రైవేటు దళారులకు పత్తిని అమ్ముకోవడం జరిగిందని ఆయన అన్నారు. అదే విధంగా ఈ యాప్ కూడా రైతులకు ఎరువులు నమోదు కాకపోవడంతో ఎరువులు అందక దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంటుంది. అసలే ధరలు లేక రైతులు సతమతమవుతున్నారు. రైతులకు ఎరువుల కొరత వల్ల దిగుబడులు తగ్గితే మరింత రైతుల జీవితాలు ప్రమాదంలో పడతాయని ఆయన అన్నారు. అందుకు ఎరువుల ఈ యాప్ ను రద్దుచేసి రైతులు అడిగిన ప్రకారం ఎరువులు సప్లై చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి హనుమంతు, బి ఈరన్న, నాయకులు నరసన్న, నాగరాజు, వలి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఏఐ ఆధారిత భక్తుల సేవల నిర్వహణ ప్రశంసనీయం :

# కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

- ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ పనితీరుపై హర్షం
- "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో మొక్క నాటిన కేంద్ర మంత్రి


తిరుమలలో భక్తుల సేవల నిర్వహణలో కృత్రిమ మేధస్సు (ఏఐ), ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరు ప్రశంసనీయమని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైకుంఠం





క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ద్వారా వసతి గదుల ఆక్యుపెన్సీ వివరాలు, భక్తుల రాకపోకలు, దర్శన క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదాల పంపిణీ వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వల్ల భక్తులకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందుతున్నాయని చెప్పారు. ఈ కేంద్రం ద్వారా గదుల లభ్యత, వివిధ కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తుల సంఖ్య, గంటల వారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల వివరాలు, లడ్డూ ప్రసాదాల పంపిణీ సమాచారం తక్షణమే అందుబాటులోకి వస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ సాంకేతికతను ప్రోత్సహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన ప్రవాస భారతీయ భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేవలం 100 రోజుల లోపే ఏఐ ఆధారిత వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన టీటీడీ అధికారులను అభినందించారు. అంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. తిరుమలలో తన తల్లి పేరుతో మొక్క నాటడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి చిన్నారి తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటి, జీవితాంతం దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ కార్యక్రమం పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో తన జన్మదినం సందర్భంగా తిరుమలను సందర్శించి శ్రీవారి ఆశీస్సులు పొందడం ఆనవాయితీగా కొనసాగుతోందని చెప్పారు. దేశ సేవకు, ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేసేలా శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన 40 రోజుల వేసవి శిక్షణ తరగతుల ముగింపు వేడుకలు




మచిలీపట్నం జూన్ 5 మచిలీపట్నంలోని కేంద్ర గ్రంథాలయంలో ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ముగింపు సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంకే బేగ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మరియు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.?ఈ సందర్భంగా గ్రంథాలయాల ప్రాముఖ్యతను, విద్యార్థుల భవిష్యత్తుకు అవి ఎలా ఉపయోగపడతాయో ప్రముఖులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు.?గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంకే బేగ్?సభకు అధ్యక్షత వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంకే బేగ్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిలయాలు కావని, అవి సమాజ చైతన్యానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులని కొనియాడారు. 40 రోజుల పాటు సాగిన ఈ వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ఉన్న విలువ తగ్గలేదని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలను మరింత ఆధునీకరించి, పాఠకులకు అన్ని వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.?వ్యక్తిత్వ వికాసానికి గ్రంథాలయాలే దిక్సూచి డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ?ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి వేసవి శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రంథాలయాల్లో లభించే మహానుభావుల జీవిత చరిత్రలు, నైతిక విలువల పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల్లో ఉత్తమ వ్యక్తిత్వం అలవడుతుందని తెలిపారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి పుస్తక పఠనం ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి రోజులో కొంత సమయాన్ని గ్రంథాలయంలో గడపాలని ఆయన ఆకాంక్షించారు.?విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు కేరాఫ్ అడ్రస్: లంకిశెట్టి బాలాజీ?మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, చదువుతో పాటు లోకజ్ఞానం సంపాదించినప్పుడే జీవితంలో స్థిరపడగలమని, అందుకు గ్రంథాలయాలే సరైన వేదికలని పేర్కొన్నారు. నాడు ఎందరో మహానుభావులు గ్రంథాలయాల్లో చదువుకుని దేశానికి దిశా నిర్దేశం చేశారని గుర్తుచేశారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఇలాంటి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.?ఘనంగా సర్టిఫికెట్ల పంపిణీ..ఈ ముగింపు సభలో వేసవి శిక్షణ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ ఎంకే బేగ్, అతిథులు బండి రామకృష్ణ, లంకిశెట్టి బాలాజీల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ సహాయం వెంకటరమణ జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది మరియు ప్రముఖులు సవరం వెంకటేశ్వరరావు మేడిశెట్టి యోగేశ్వరరావు కారుమూరి రాజేంద్రప్రసాద్, పోతురాజు మాస్టారు రాధికారాణి యోగా టీచర్ గీత స్వర్ణలత అంబటిపూడి సుబ్రహ్మణ్యం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## సందిగ్ధంలో పడిన ఎస్సైల బదిలీల ప్రక్రియ ఎట్టకేలకు కొలిక్కి.

ఎస్సైల పరస్పర బదిలీలపై నెలకొన్న వివాదం సమసిపోయింది...హైదరాబాద్ నుండి రిలీవ్ అయిన మొత్తం 32 మంది ఎస్సైలకి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషన్లో పోస్టింగులు ఇచ్చారు. తమను హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి బదిలీ చేయడాన్ని జీర్ణించుకోలేకపోయిన కొందరు తమకున్న పొలిటికల్ డిపార్ట్మెంటల్ బ్యాక్ గ్రౌండ్ తో బదిలీలను రద్దు చేయించడానికి అన్ని ప్రయత్నాలు చేసారు. రకరకాల అపోహలు సృష్టించి మీడియాలో కూడా తప్పుడు ప్రచారం చేయించారు.. కానీ చివరికి వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి. రెండు రోజులక్రితమే అందరికీ పోస్టింగులు ఇవ్వడంతో వారు ఛార్జ్ కూడా తీసుకున్నారని సమాచారం.

# మంగినపూడి బీచ్ లో స్వచ్ఛా కార్యక్రమం పాల్గోన్న మంత్రి కొల్లు



మచిలీపట్నం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంగినపూడి బీచ్ లో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, పర్యావరణ పరిరక్షణ కార్యకర్తలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ మంగినపూడి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర మంత్రి తో కలసి జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ రెండు బృందాలుగా ఏర్పడి ఐదు కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతాన్ని శుభ్రం చేశారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తిగా నా దేశం నా బాధ్యత గా ప్రతి పౌరుడు భావించి సువిశాలమైన సముద్ర తీర ప్రాంతంలో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రం చేయడం ద్వారా సముద్రం లో జీవించే జీవుల మనుగడకు ప్రతి ఒక్కరు తోడ్పడిన వారవుతారని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన వాతావరణం నీరును అందించిన వారు అవుతామని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కృష్ణాజిల్లాలో వారంలో రెండు రోజులు నిరంతరాయంగా నిర్వహించడం ద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండి మోడల్ కృష్ణాజిల్లాగా తయారవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత కార్యాలయాలుగా కృష్ణా జిల్లాలో ప్లాస్టిక్ వాడకం నిషేధించి అమృత కృష్ణ పేరుతో గాజు సీసాల వినియోగం నూటికి నూరు శాతం జరిగిందని తెలిపారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వాడకం నివారించడం ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గి పర్యావరణ సమతుల్యత ఏర్పడి సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలో కలుషితం అవడం వల్ల తాబేలు మరణిస్తున్నాయని వాటి నివారణకు కృష్ణ తీర ప్రాంతంలో కృత్రిమ పద్ధతిలో గుడ్లను పొదిగి టార్టాయిస్ ఎకో కేంద్రాల ద్వారా తాబేళ్లను సముద్రంలో విడిచిపెడుతున్నామని తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శిశు మందిర్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ పంపిణీ



కరీంనగర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పండ్ల మొక్కలను నాటి, స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టి, పర్యావరణ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆచార్యులు విద్యార్థులకు సూచించారు."ఒక్క విద్యార్థి ? ఒక్క మొక్క" అనే నినాదంతో స్థానిక అంబేద్కర్ స్టేడియంలో సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో ఈ సీడ్ బాల్స్‌ను ఖాళీ ప్రదేశాల్లో వేయడం ద్వారా పచ్చదనం పెంపొందించవచ్చని, ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రధాన అంశం "క్లైమేట్ ఆక్షన్ –నౌ ఫర్ క్లైమేట్ " అని పేర్కొంటూ, భూమిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, డీవైఎస్‌వో ఉట్కూరు శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెల్దండి దామోదర్, బైరి శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సంపత్, సూర శివశంకర్, నాగరాజు, పాఠశాల కమిటీ సభ్యులు కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్‌రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్‌దయాల్, అప్పిడి వకులదేవి, ఆచార్య బృందం, విద్యార్థులు మరియు పలువురు పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

# హనుమకొండలో నకిలీ వైద్యుడి క్లినిక్ పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ దాడి



హనుమకొండ జిల్లా యేనుగులగడ్డ ఇంద్రానగర్‌లో నకిలీ వైద్యుడి క్లినిక్‌పై డీసీఏ అధికారుల దాడి.బత్తుల రాజు కుమార్ అనే వ్యక్తి సరైన అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తింపు.ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మందులను స్వాధీనం చేసుకున్న అధికారులు. మొత్తం 41 రకాల మందులు, అందులో 35 రకాల ఇన్‌స్టిట్యూషనల్ సప్లై మందులు గుర్తింపు.యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు,నొప్పి నివారణ మందులు,ఐవీ ఫ్లూయిడ్స్, బీపీ మందులు స్వాధీనం. స్వాధీనం చేసుకున్న మందుల విలువ సుమారు రూ.10,000.క్లినిక్‌లో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్ల వినియోగం ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని డీసీఏ హెచ్చరిక. మందుల నమూనాలను సేకరించి విశ్లేషణకు పంపిన అధికారులు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీసీఏ వెల్లడించింది.లైసెన్స్ లేని వ్యక్తులు, క్వాక్‌లకు మందులు సరఫరా చేసే డీలర్లపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

జగిత్యాల ఎండపల్లి మండలం రాజారాంపల్లి క్రాసింగ్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. జగిత్యాల నుంచి పెద్దపల్లి వైపు వెళ్తున్న లారీ, రోడ్డుపై ఉన్న చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక మునిలతను ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను అంబులెన్స్లో కరీంనగర్కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలి.. కంబాల ఆదేశాల మేరకు మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు.



గోకవరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఏక్ పేడ్ మా కే నామ్, ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటలానే కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్‌ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్ద, తంటికొండ, ఇందుకూరు పేట వెళ్లే రహదారి ఇరువైపులా, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడం, పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యతగా భావిద్దమ్మన్నారు. అందరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కరిబండి వెంకటేశ్వరరావు, పసల గణేష్, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, బత్తిన వీరాంజనేయులు, నాగ రమేష్, వీరాంజలి, చింతల కన్నారావు, అన్నం చెల్లరావు, కందికట్ల మూర్తి, తుమ్మల బుజ్జి, పదిలం చక్రరావు, కంబాల త్రిమూర్తులు, కేబుల్ రాజు, నెల్లి శ్రీను, మండే గౌతమ్, ధార శ్రీను, బాతు ఆనంద్, పిల్లి హర్ష, సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంత, మురళి, కిషోర్, దళిత యువత తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అర్బన్ ఆక్సిజన్ పార్క్ లో మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్

## సిద్దిపేట ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అర్బన్ ఆక్సిజన్ పార్క్ లో మంత్రి పొన్నం ప్రభాకర్

మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ కె.హైమావతి,సిపి రష్మీ పెరుమాళ్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఎఫ్ఓ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ధరిపల్లి చంద్రం,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.... .పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్టు విలువ తెలుసా అనే పోస్టర్ ఆవిష్కరించారు.




మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం లాంచనంగా ప్రారంభించాం. ప్రపంచమే కుగ్రామంగా మారుతున్న వేళ పర్యావరణాన్ని కాపాడడానికి మొక్కలు నాటాలిమొక్కలు నాటడం కార్యక్రమంగా కాదు మన జీవితంలో భాగస్వామ్యం కావాలి.హుస్నాబాద్ నియోజకవర్గం లో 280 మహిళా సంఘాలకు 13 రకాల వస్తువులు గవర్నర్ గారి చేత మీద స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.500 హోటల్స్ కి గ్లాస్ లు పంపిణీ చేశాం హుస్నాబాద్ మున్సిపాలిటీ,సూర్యాపేట తో కలిసి అవార్డు తీసుకుంటుందిఢిల్లీలో కాలుష్యంతో నివసించే పరిస్థితి లేదు.తెలంగాణ లో అలాంటి పరిస్తితి రాకుండా ముఖ్యమంత్రి ఈవి పాలసీ తీసుకొచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సున్నా టాక్స్ అమలు చేస్తున్నాం.మొక్కలు నాటడానికి అన్ని గ్రామాల్లో ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాంప్రజలందరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి.

ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్, జిల్లా అటవీ శాఖ అధికారి సంధ్యారాణి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, స్థానిక సర్పంచ్ బాలరాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి రవీందర్, జిల్లా అధికారులు, సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ లతో: జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం




సిద్దిపేట జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఫార్మసీ రిజిస్ట్రీ రోజు వారి టార్గెట్ పెట్టుకుని పూర్తి చెయ్యాలని ఏఈ ఓలను, ఫార్మసీ రిజిస్ట్రీ మానిటర్ చెయ్యాలని ఏఓ, ఏడి ఏ లను ఆదేశించారు. ఫార్మసీ రిజిస్ట్రీ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పలు పథకాలు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఏఓ పరిధిలోనీ సీడ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో 50 శాతం సన్న వడ్లు అమ్మేలాగా చూడాలని సన్న వడ్లను పెద్ద ఎత్తున ప్రమోట్ చెయ్యాలని ఆదేశించారు. గ్రామ సభలో రైతు సభలో సన్న వడ్లు పండించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిలా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.ప్రతి సారి వరి సాగు ఒక్కటే పండించడం ద్వారా భూమి సారం తగ్గుతుందని పంట మార్పిడి వైపు ప్రతి రైతు ఆలోచన చెయ్యాలని, వాణిజ్య పంటలు, చిరు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులను ప్రేరేపించాలని, తద్వారా రైతులు లాభం పొందడమే కాకుండా భూమి సారవంతంగా ఉంటుందని తెలిపారు.

## తీగలకుంటపల్లి గ్రామం లో పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ మ్యాకల స్వర్ణలత

కోహడ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామం లో పర్యావరణ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి గ్రామంలో లో ప్రాథమిక పాఠశాలలో మెక్కలు నాటారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగించాలని అన్నారు మరియు సోమారపల్లి లో ఉపాధి హామీ కార్మికులకు మోతుక విస్తరులు కుటడం అవగాహన కల్పించారు. ప్రతిరోజూ గ్రామంలోని పర్యావరణాన్ని కాపాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భుక్య శారద రాథోడ్, ఉపసర్పంచ్ రాగుల మహేష్, వార్డ్ మెంబర్స్ జాలిగా మనిషా సంపత్, దయ్యాల స్వప్న మహేందర్, పెరుగు సంజీవరెడ్డి,రేవోజు శంకర్,నక్క పరమేశ్వర్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు కొమ్మిడి శారద, శనిగరం పద్మ,అంగన్వాడి టీచర్ దానబోయిన సమ్మవ్వ,ఆశా వర్కర్స్ వేల్పుల పుష్ప,రేవోజు లావణ్య, కరోబార్ మెట్టు వెంకటరెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం జరగకుండా తడిసిన వరిని వెంటనే తరలించాలి:

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి**కామారెడ్డి జిల్లా శుక్రవారం అకాల వర్షాల కారణంగా ఈ నెల 5వ తేదీ వరకు పూర్తికావలసిన కొనుగోలు ప్రక్రియ 10వ తేదీలోగా కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కామారెడ్డి డివిజన్‌లో గురువారం కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 800 మెట్రిక్ టన్నుల వరి తడిసిపోవడంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి రామేశ్వర్‌పల్లి ప్యాడీ పర్చేజ్ సెంటర్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.

ఈ సందర్భంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తడిసిన వరిని వెంటనే తరలించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు

ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా తగిన సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేసి తడిసిన వరిని అత్యవసరంగా రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఎఇశీ రామ్మోహన్ రావు, సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం సిద్ధిరామేశ్వర రైస్ మిల్లులో ఆరు పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.

తడిసిన వరిని వెంటనే అన్‌లోడ్ చేసి స్వీకరించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి సహకారం అందించాలని సూచించారు.

తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన 14 మంది రైస్ మిల్లర్ల పై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియకు సహకరించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని, ప్రస్తుత తేదీ నాటికి జిల్లాలో మొత్తం 4,19,000 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి సకాలంలో తరలించేందుకు అన్ని చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ది సిటిజెన్ కౌన్సిల్.



**రాజేంద్రనగర్ ప్రజా బలం ప్రతినిధి 5 జూన్ 2026**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ది సిటిజెన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నెక్నంపూర్ డివిజన్, వెంకటేశ్వర కాలనీ నుండి వైయస్సార్ కాలనీకి వెళ్లే 60 ఫీట్ రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ వి.ఎల్. సుభద్రా దేవి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి కాలనీలో ఉన్న ఓపెన్ స్పేస్‌లు, పార్కుల స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని స్థానికులకు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు ప్రత్యేక శ్రద్ధ






తీసుకోవాలని సూచించారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ది సిటిజెన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు ధూళిపాళ సీతారాం, అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణరావు, జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్, ఈసీ సభ్యులు, కాలనీ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ది సిటిజెన్ కౌన్సిల్ ప్రతినిధులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.




## మంచిర్యాల: వడదెబ్బతో జూనియర్ ఇన్‌స్పెక్టర్ మృతి

మంచిర్యాల: వడదెబ్బతో జూనియర్ ఇన్‌స్పెక్టర్ మృతిమందమర్రి ఏరియా ఎస్ అండ్ పీసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన జూనియర్ ఇన్‌స్పెక్టర్ బఠారి చంద్రమౌళి (55) వడదెబ్బతో మరణించారు. బుధవారం రాత్రి ఆయనకు తీవ్ర ఆయాసం రావడంతో మొదట డిస్పెన్సరీకి, ఆపై మెరుగైన చికిత్స కోసం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఉద్యోగులు తెలిపారు. ఈ ఘటనతో డిపార్ట్‌మెంట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కాకినాడ కలెక్టరేట్ ఉద్యోగి ఇంట్లో ఏసీబీ సోదాలు

కాకినాడ కలెక్టరేట్ లో సీనియర్ అసిస్టెంట్ శివకుమార్ ఇంట్లో ఏసీబీ తనిఖీలు జరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలతో ఏసీబీ సోదాలు జరిపింది. శివకుమార్ ఇల్లు, కార్యాలయంలో ఏసీబీ అధికారుల తనిఖీలు జరిగాయి.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

## - సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి



**జహీరాబాద్, జూన్ 6 ప్రజాబలం ప్రతినిధి:** మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జ్ కవితా దేవి పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కోర్ట్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లేస్సి తో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కలను నాటడం వలన స్వచ్ఛమైన గాలితో పాటు వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు సోమశేఖర్, కోర్టు సిబ్బంది, పారాలిగల్ వాలెంటర్లు పాల్గొన్నారు.

## తాడ్వాయి మండలంలో బీటీ రోడ్ల పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 5 తాడ్వాయి**శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం బందాల గ్రామంలో బొల్లెపల్లి నుండి పోచాపూర్ వరకు అంచనా విలువ 5 కోట్ల నిధులతో బి.టి. రోడ్డు నిర్మాణము 2 పనులకు,

పోదాపూర్ గ్రామం నుండి అల్లిగూడెం వయా నర్సాపూర్ వరకు అంచనా విలువ 6 కోట్ల నిధులతో బి.టి. రోడ్డు 3 పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో, డీఎఫ్ఓ వికాస్ మినా, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

# - జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్



**జహీరాబాద్, జూన్ 6 ప్రజాబలం ప్రతినిధి:** వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకుని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ సూచించారు. శుక్రవారం ఝరాసంగం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాలను సకాలంలో అందించేందుకు తగిన నిల్వలు ఉంచుకోవాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారం నిర్వహించాలని డీలర్లకు సూచించారు. ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, అనుమతి పొందిన ఉత్పత్తులనే విక్రయించాలని తెలిపారు. నకిలీ విత్తనాలు,ఎరువులు, పురుగుమందుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వానాకాల సాగు ప్రణాళిక, విత్తనాల లభ్యత, ఎరువుల సరఫరా, పురుగుమందుల వినియోగం తదితరఅంశాలపై డీలర్లకు అవగాహన కల్పించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని కోరారు. అలాగే యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియాను పొందాలని రైతులకు సూచించారు. శుక్రవారం నుంచి యూరియా యాప్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు భిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లు నవాజ్ రెడ్డి, జగదీశ్వర్, విజయ్, సాయి, ధన్రాజ్, మచేందర్,రాంరెడి, శ్రవణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపికి డబ్ల్యూజేఐ, టీజేఏ నేతల నివాళి



ఖమ్మం: ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి దిన పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి కూరకుల గోపీకి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోషియేషన్ (టీజేఏ)నేతలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రఘునాధ పాలెం మండలంలోని గోపి స్వగ్రామం పాపట పల్లి వెళ్ళిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు, (ఎన్.ఎస్.రావు) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగ స్వామి, డబ్ల్యూజేఐ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, మోడెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు, జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్, గోపి మిత్రుడు పసుపులేటి ఉపేందర్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ల నేతలు గోపీతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.

# అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత.

**ఫోర్-ఇన్-వన్ పర్యాటక ప్రాంతాలు కలిగిన అరుదైన ప్రాంతం ములుగు జిల్లా.**

**రాష్ట్రంలోనే అత్యధిక అడవులు కలిగిన జిల్లా,**

**నియోజకవర్గాలలో ములుగు ప్రథమ స్థానం.**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 05** వెంకటాపురం 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా ఇంచర్ల ఏకో పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ముఖ్య అటవీ సంరక్షణాధికారి కాళేశ్వరం జోన్ బి. ప్రభాకర్ ఐఎఫ్ఎస్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క, సీసీఎఫ్ ప్రభాకర్, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. రాష్ట్ర గేయాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం అటవీ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను సందర్శించి,

అటవీ సంపద సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణకు సంబంధించిన చిత్రాలను వీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, అడవుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. అటవీ సంరక్షణపై గ్రామస్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వన సంరక్షణ కమిటీల తరహాలో గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, స్థానిక యువతతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి అడవుల రక్షణ బాధ్యతలను అప్పగిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఇప్ప పువ్వుతో తయారయ్యే ఉత్పత్తులకు మంచి గుర్తింపు ఉందని, కంక వనాలు, ఇప్ప చెట్ల పెంపకంపై గిరిజనులకు శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లాగా ములుగు జిల్లా నిలిచిందని, ములుగు నియోజకవర్గంలో సుమారు 77 శాతం అటవీ విస్తీర్ణం ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో సుమారు 64 శాతం అటవీ విస్తీర్ణంతో ములుగు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు మరింత శ్రద్ధతో సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, తగిన వర్షపాతం, ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందాలంటే అడవుల పెంపకం, పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు.

ప్రజలకు ఉపయోగపడే, స్వచ్ఛమైన గాలిని అందించే చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చెరువుల గట్లు, ఖాళీ స్థలాలు, రహదారుల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని కోరారు. రహదారి విస్తరణల వల్ల భవిష్యత్తులో చెట్లు నష్టపోకుండా రోడ్లకు కొంత దూరంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

మేడారం ప్రాంతాన్ని మరింత పచ్చదనంతో అభివృద్ధి చేయాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారుల ఇరువైపులా చెట్ల పెంపకం, డివైడర్ల అభివృద్ధి, కంక వనాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమ్మక్క--సారలమ్మల వనదేవతల భక్తి భావం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కంక వనాలు, ఇప్ప చెట్ల పెంపకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్ప పువ్వుతో తయారయ్యే ఆహార పదార్థాలకు మార్కెట్ అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో గిరిజనులకు శిక్షణలు అందించి, వాటిని జీవనోపాధి అవకాశాలుగా మలిచేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. అడవుల సంరక్షణతో పాటు గిరిజనుల జీవనోపాధి, పర్యాటకాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ములుగు జిల్లాలోని లక్నవరం, రామప్ప, మల్లూరు, గోదావరి పరివాహక ప్రాంతాలు దేశ విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అడవులను సంరక్షిస్తూ, ప్రకృతి వనరులను కాపాడుతూ, ములుగు జిల్లాను మరింత అందమైన, ఆరోగ్యకరమైన, పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సీసీఎఫ్ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంపొందించే సందర్భంగా భావించాలని సూచించారు. నేను ఒక్కడిని చేస్తే ఏమవుతుంది అనే భావనను విడిచిపెట్టి,నా వంతు బాధ్యతను నేను నిర్వర్తిస్తాను అనే సంకల్పంతో ప్రతి వ్యక్తి ముందుకు రావాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ములుగు జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సరస్సు, అటవీ, ఆధ్యాత్మిక, పర్వత పర్యాటక వనరులు ఒకే జిల్లాలో సమృద్ధిగా ఉండటం ములుగు జిల్లాకు ప్రత్యేకత అని పేర్కొన్నారు. జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అటవీ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అటవీ సంపదను సంరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు మొక్కల పెంపకం, అడవుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి చర్యలు కీలకమని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఉన్న విలువైన అటవీ సంపదను భావితరాలకు అందించేందుకు అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజలు కూడా అటవీ సంరక్షణలో భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. అలాగే వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

అంతకుముందు మంత్రి దనసరి అనసూయ సీతక్క, ముఖ్య అటవీ సంరక్షణాధికారి బి. ప్రభాకర్, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ సంరక్షణ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

అనంతరం శ్రీగంధం మొక్కలను పంపిణీ చేశారు. దేవగిరిపట్నం గ్రామని చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే రైతు అడవి పందుల దాడిలో మరణించగా అతని కుటుంబానికి అటవీశాఖ రైతు కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు. సమ్మక్క--సారలమ్మ స్మృతి వనం పోస్టర్, తాడ్వాయి హట్స్ పర్యాటక ప్రచార పోస్టర్‌లను ఆవిష్కరించారు. అటవీ సంరక్షణ, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఫారెస్ట్ రేంజ్ అధికారులకు డ్రోన్ కెమెరాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఇంచర్ల ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలు

**మహిళల ఆర్థిక పురోగతికి కొత్త అవకాశాలు కల్పిస్తాం**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 05 తాడ్వాయి** 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం పోచాపూర్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో బిట్టుపల్లి,బంధాల,పోచాపూర్,నర్సాపూర్ పి.ఎల్., బొల్లెపల్లి గ్రామాల ప్రజల నుంచి, లింగాల గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఒడ్డుగూడెం, లింగాల, బోటి లింగాల, లవ్వల, కోడిశాల గ్రామాల ప్రజల నుంచి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పోచాపూర్--నర్సాపూర్-అల్లిగూడెం రహదారి అభివృద్ధితో పాటు పలు అంతర్గత రహదారుల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా చెక్‌డ్యామ్‌లు, రహదారులు, వంతెనల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అటవీ అనుమతుల కారణంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులకు అవసరమైన అన్ని అనుమతులు సాధించి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వాగులు, చెరువుల అభివృద్ధికి సుమారు రూ.70 నుంచి రూ.80 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి లింగాల ప్రాంతంలో నూతన సబ్‌స్టేషన్ మంజూరు చేసి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన ఈ ప్రాంతంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించే కేంద్రాల ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్ఓఎఫ్ఆర్ భూముల విషయంలో అర్హులైన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

గిరిజన, గ్రామీణ ప్రాంతాల మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా చేపలు, పచ్చళ్లు తదితర ఉత్పత్తుల విక్రయాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం, శిక్షణ అందిస్తోందని తెలిపారు. అడవి ప్రాంతాల్లో లభించే వనరులను ఆదాయ మార్గాలుగా మలచుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ములుగు నియోజకవర్గంలో ఇప్పటికే 5 వేలకుపైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, రెండో విడతలో మరో 2 వేల ఇళ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గృహ అవసరాలు అధికంగా ఉన్నందున ఐటీడీఏ పరిధిలో మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన రైతులకు సాగునీటి అవసరాల కోసం బోర్లకు అనుమతులు కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు సర్పంచులకు తగిన అధికారాలు కల్పించామని అన్నారు. గతంలో రవాణా సౌకర్యాలు లేని గ్రామాలకు ప్రస్తుతం మెరుగైన రహదారి సదుపాయాలు కల్పిస్తున్నామని, పోచాపూర్--అల్లిగూడెం--నర్సాపూర్ మార్గంలో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులు ఇందుకు నిదర్శనమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి దూర ప్రాంతాల ప్రజలు రావాల్సి వస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలకు చేరువగా ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు లేదా మూడు గ్రామపంచాయతీలను సమూహంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, వినతులను అధికారులకు తెలియజేసి దరఖాస్తులు సమర్పించాలని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిబంధనల ప్రకారం మొత్తం నిధుల్లో 60 శాతం కూలీల వేతనాలకు, 40 శాతం నిర్మాణ సామాగ్రికి కేటాయించబడతాయని తెలిపారు. గ్రామాల్లో కూలీలు ఉపాధి హామీ పనుల్లో అధికంగా పాల్గొని లేబర్ కాంపోనెంట్ శాతాన్ని పెంచితేనే మెటీరియల్ కాంపోనెంట్ కింద అదనపు నిధులు మంజూరవుతాయని పేర్కొన్నారు. ఈ అదనపు నిధుల ద్వారా గ్రామాల్లో శాశ్వత మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగపడే సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు,వీఓ భవనాలు తదితర నిర్మాణాలను చేపట్టేందుకు అవకాశం కలుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామస్థులు తమకు ఉన్న సమస్యలు, ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేస్తే ఐటీడీఏ పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు తాడ్వాయి మండలం బందాల గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత రహదారిని, రూ.20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, బొల్లెపల్లి నుంచి పోచాపూర్ వరకు రూ.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బీటీ రహదారి నిర్మాణ 2 పనులను, పోచాపూర్ గ్రామం నుంచి అల్లిగూడెం వయా నర్సాపూర్ వరకు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బీటీ రహదారి నిర్మాణ 3 పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు 20 కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, డీఎఫ్ఓ వికాస్ మీనా,అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి.,సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా





**రాజేంద్రనగర్ ప్రజా బలం ప్రతినిధి 5 జూన్ 2026**ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున పుప్పాలగూడ – ఖాజాగూడ సరిహద్దుల్లో గల సర్వే నంబరు 452/1 లో 174 ఎకరాల ప్రభుత్వ భూమి, 454/1 సర్వే నంబరులో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి, మొత్తంగా 293.05 ఎకరాలు కాగా, ఇందులో వివిధ దేవాలయాలకు 5 ఎకరాలు కేటాయించగా, దర్గాకు 5 ఎకరాలు అప్పజెప్పినట్టు రెవెన్యూ రికార్డులు చెబు తున్నాయి. 263.05 ఎకరాలలో రెండు గ్రామాల మధ్య ఓవర్ ల్యాప్ ఇష్యూలతో 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా రెవెన్యూ అధికారులు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు 200ల ఎకరాలు మాత్రమే కేటాయించింది. ప్రకృతిని పరిరక్షిస్తూ చారిత్రక రాళ్ల గుట్టలతో పాటు అతిపురాతన రాతి గుహలు, వాటి మధ్యన ఉన్న చెట్టూ చేమ చారిత్రక గుట్టలను కాపాడాలని కోరుతూ దశాబ్దాలుగా సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు పోరాడుతు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని కాపాడాలని 2019 లో మున్సిపల్, రెవెన్యూ శాఖలకు హైకోర్టు ఆదేశించింది. హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడం జాప్యం కావడంతో కబ్జాలకు ఆస్కారం ఇచ్చి నట్టయ్యింది. ఇదే విషయాన్ని సొసైటీ టూ సేవ్ రాక్స్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, హైడ్రా అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకుని శుక్రవారం ఫెన్సింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ భూమి విలువ రెవెన్యూ రికారక్డుల మేరకు రూ. 30 వేల కోట్లు వరకూ ఉంటుందని అంచనా. సహజ సిద్ధంగా ఉన్న గుట్టలను, పురాతన చరిత్ర గల కొండలను దశాబ్దాల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవను, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాపాడిన హైడ్రా కు ప్రజలతో పాటు భక్తులు, పర్యావరణ ప్రేమికులు అభినందనలు తెలిపారు.

# సత్యం శ్రీరంగం పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన.. కాంగ్రెస్ కార్యకర్తలు



**కూకట్పల్లి (ప్రజాబలం ) జూన్ 05:**కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని కేపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో కేపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్,స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేష్ శంకర్ గౌడ్ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో శ్రావణి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్త, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్పర్సన్ శ్రీరంగం ఇందుమతి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ముఖ్య అతిథిలుగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి,కేకే కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ ప్రజాసేవలో సత్యమన్న మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ గౌడ్, సుంకన్న, ఇమ్ము, నరేష్ ఆధ్వర్యంలలో కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో విజయ దుర్గ సెంటర్ లో పారిశుద్ద కార్మికులకు చీరల పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు గుండ జ్యోతి, విజయ లక్ష్మి, మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, ఏఎంసి డైరెక్టర్ ఫణి కుమార్, అరుణ్ గౌడ్, సృంజిత్ గౌడ్, కనకయ్య ముదిరాజ్, పవన్ గాండ్ల, ఆదిత్య, సంధ్య, ప్రణతి, అరవింద, నరేష్, వెంకటేష్, యుగేందర్, సాగర్, శ్రీశైలం, శంకర్, ఖలీమ్, విశాల్, నవీన్, ప్రశాంత్, లడ్డు, సాయి, పద్మ, శ్వేతా, జల్ల శివ, ప్రభాకర్, మల్లేష్, అమీర్, పాల్, రమేష్ గుప్త, శ్రీకాంత్, కనకరాజు యాదవ్, అరవింద్ గౌడ్, వెంకీ, శ్రీనివాస్, ఖేరా సింగ్, జ్యోతి, శ్రీను, కలికోట మహేష్, గోవింద్, పవన్, పారిశుద్ద కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 2029 లక్ష్యంగా స్థానిక నేతలు

గుంటూరు, జూన్ 5, రానున్న ఎన్నికల్లో తిరిగి కూటమి అధికారంలోకి తెచ్చేందుకు చంద్రబాబు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అందుకోసం అభ్యర్థుల ఎంపికలో రాజీ పడకూడదని నిర్ణయించుకున్నారు. 2029 ఎన్నికల్లో గెలిచి తీరాలంటే అంతకంటే ముందుగా వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు వైసీపీని లేకుండా చేయాలని, తద్వారా మానసికంగా దెబ్బతీయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకోసమే చంద్రబాబు నెలలో పదిహేను రోజుల పాటు వివిధ కార్యక్రమాల పేరుతో జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. ఏదో ఒక కార్యక్రమాన్ని పెట్టుకుని ఆ జిల్లాలకు వెళ్లి కార్యకర్తలతో సమావేశమవుతున్నారు. క్యాడర్ లో ఉత్తేజం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.క్యాడర్ మరింత బలంగా పనిచేసేందుకు కార్యకర్తల సమావేశంలోనే ఎమ్మెల్యేల పనితీరును ప్రశ్నించడం కూడా చంద్రబాబు గెలుపు వ్యూహంలో భాగమేనని అంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేపై క్యాడర్ అసంతృప్తిగా ఉందని గుర్తించిన చంద్రబాబు ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే ఎమ్మెల్యేలకంటే క్యాడర్ ముఖ్యం. ఆ విషయాన్ని గుర్తించిన చంద్రబాబు వేదికపైనే ఎమ్మెల్యేల తప్పులను ఎత్తి చూపుతున్నారు. క్యాడర్ కు తాను ఉన్నానని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మరొకవైపు లోకేశ్ కూడా జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా కార్యకర్తలతో సమావేశాలు పెడుతుండటం వారిలో ఉత్తేజం తేవడం కోసమే.ప్రస్తుతం ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని చంద్రబాబుకు తెలియనిది కాదు. ప్రజలతో పాటు కార్యకర్తలు కూడా ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తితో ఉన్నారు. మద్యం, ఇసుక వంటి వాటిల్లో ఎమ్మెల్యేలు కూరుకుని ఉండటంతో వారిని ఇప్పటికే చంద్రబాబు పిలిచి వార్నింగ్ ఇచ్చారు. ఫస్ట్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. అయినా కొందరి ఎమ్మెల్యేల పనితీరు మారకపోవడం, కార్యకర్తల్లో ఉన్న నిరాశ, నిస్పృహలను పారదోలి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేసేందుకు చంద్రబాబు ఈ పథాన్ని ఎంచుకున్నారు.

# తెలంగాణలో రూ.500 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రసిద్ధ పర్యాటక కేంద్రం

(సి.హెచ్.ప్రతాప్)

తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రూ.500 కోట్ల భారీ వ్యయంతో ప్రపంచ స్థాయి ప్రసిద్ధ పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ ప్రతిష్టాత్మక యోజనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం ప్రకటించింది. ఈ బృహత్తర ప్రాజెక్టును నిర్మించడానికి వికారాబాద్, యాదగిరిగుట్ట, నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఈ మూడు ప్రదేశాలలో అత్యంత అనుకూలమైన ఒక ప్రాంతాన్ని ప్రభుత్వం ఎంపిక చేయనుంది.

ఈ ప్రాజెక్టు అంతర్జాతీయ స్థాయి ఐకానిక్ పర్యాటక కేంద్రాల అభివృద్ధి పథకం కింద రూపుదిద్దుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలలో 40 ప్రాజెక్టుల కొరకు రూ.3,295.76 కోట్ల నిధులను కేటాయించింది. ఈ నిధుల నుంచి తెలంగాణ రాష్ట్రానికి రూ.500 కోట్లు లభించనున్నాయి. ఈ ప్రత్యేక నిధులు యాభై సంవత్సరాల సుదీర్ఘ కాలపరిమితితో, ఎటువంటి వడ్డీ లేని రుణ రూపంలో అందుతాయి.

ప్రభుత్వ పరిశీలనలో ఉన్న మూడు ప్రదేశాలకు ప్రత్యేక చారిత్రక, పర్యావరణ ప్రాధాన్యతలు ఉన్నాయి. వికారాబాద్ ప్రాంతాన్ని ఎంపిక చేస్తే అక్కడ పర్యావరణ అనుకూల సాహస పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వీలవుతుంది. ఈ ప్రాంతం విస్తారమైన అటవీ భూములు, ప్రకృతి రమణీయతకు నిలయంగా ఉంది. యాదగిరిగుట్టలో ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉండటంతో ఆధ్యాత్మిక పర్యాటక రంగానికి ఇది అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుంది. నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం ఆసియా ఖండంలోనే అతిపెద్ద బౌద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందింది. 274 ఎకరాల విస్తీర్ణంలో రూ.100 కోట్ల వ్యయంతో ఇప్పటికే అభివృద్ధి చెందిన ఈ ప్రదేశం బౌద్ధ వారసత్వ సంపదను ప్రపంచానికి చాటిచెప్పేలా పర్యాటకులను ఆకర్షిస్తోంది.

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణను భారతదేశంలోనే అగ్రగామి పర్యాటక గమ్యస్థానంగా మార్చాలని ప్రభుత్వం నిశ్చయించింది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 2025–2030 పర్యాటక విధానం ద్వారా రూ.15,000 కోట్ల పెట్టుబడులను రాబట్టాలని, మూడు లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా మొత్తం ముప్పై ప్రాజెక్టులను నిర్మించి, యాభై వేల మందికి ఉపాధి కల్పించడం ప్రాథమిక లక్ష్యంగా ఉంది.

ఈ సరికొత్త అంతర్జాతీయ ప్రాజెక్టు అందుబాటులోకి రావడం వల్ల స్థానిక యువతకు పెద్దపీట పడనుంది. దీని ద్వారా సుమారు రెండు వేల ఐదు వందల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పర్యావరణానికి హాని కలగని స్థిరమైన పర్యాటక పద్ధతులను అమలు చేయడం ఈ యోజన ముఖ్య ఉద్దేశం. ఈ ప్రాజెక్టు పనులన్నింటినీ 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు.

ఈ పథకం కింద ఎంపికయ్యే ప్రాజెక్టులకు ప్రభుత్వం నుంచి అనేక ప్రత్యేక ప్రోత్సాహకాలు అందుతాయి. భూమి సేకరణ ప్రక్రియలో తక్కువ లీజు ధరలు, పన్ను మినహాయింపులలో దీర్ఘకాలిక ప్రయోజనాలు, మౌలిక సదుపాయాల నిర్వహణకు అవసరమైన నిధులు లభిస్తాయి. ఈ ప్రాజెక్టులు స్థానిక ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించే విధంగా సవాలు పద్ధతిలో అభివృద్ధి చెందుతాయి.

ఈ చారిత్రాత్మక నిర్ణయం తెలంగాణ పర్యాటక రంగ గమనాన్ని మార్చనుంది. ప్రపంచ స్థాయి అత్యాధునిక సౌకర్యాలు, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వారసత్వం, సాహస క్రీడల సమ్మేళనంతో తెలంగాణ అంతర్జాతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షించే శక్తివంతమైన కేంద్రంగా మారుతుంది. ఈ యోజన రాష్ట్ర పర్యాటక రంగానికి, ప్రజలకు సరికొత్త అవకాశాలను సృష్టిస్తుంది.

# బూర్గుపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమం :: జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 05 కలెక్టరేట్**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసు

వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామంలో ఆశ్రమ పాఠశాలలో శనివారం ఉదయం 8:30 గంటలకు,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## కృష్ణా జలాలపై కాంగ్రెస్ రహస్య ఒప్పందం

### కృష్ణా జలాల అక్రమ మళ్లింపుపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం

### కాంగ్రెస్ కుమ్మక్కుతో కృష్ణా జలాల దోపిడీ? తెలంగాణకు అన్యాయం జరుగుతోందని బీజేపీ ఆరోపణ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 5:**తెలంగాణ ప్రయోజనాలపై రహస్య ఒప్పందమా?తెలంగాణ ప్రజలకు మరియు అన్నదాతలకు,కృష్ణా నదిపై కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న బ్యారేజీ విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత అభ్యంతరకరంగా ఉంది. రాయచూరు సమీపంలోని కొరటకుంట వద్ద నిర్మించబోయే ఈ బ్యారేజీ ద్వారా, తెలంగాణ అనుమతి లేదా వాటా లేకుండా కృష్ణా జలాలను కర్ణాటకలోని రాయచూరు థర్మల్ పవర్ స్టేషన్‌కు మళ్లించే ప్రయత్నం జరుగుతోంది.

దీనిపై బీజేపీ తరపున మేము ఈ క్రింది ప్రశ్నలను ప్రభుత్వానికి వేస్తున్నాము:

1 అదనపు కేటాయింపులు లేని ఈ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు మౌనంగా సహకరిస్తోంది?

2 కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. పార్టీ అధిష్టానం కనుసన్నల్లో మన రాష్ట్ర నీటి హక్కులను కర్ణాటకకు ధారపోస్తున్నారా?

3 ఈ బ్యారేజీ నిర్మాణం వల్ల దిగువన ఉన్న మన ప్రాజెక్టులకు, రైతులకు జరగబోయే నష్టంపై ప్రభుత్వం ఎందుకు శ్వేతపత్రం విడుదల చేయడం లేదు?

4 డీకే శివకుమార్ రాజకీయ ఒత్తిడికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తలవంచడం, తెలంగాణ ప్రజలను అవమానించడమే అవుతుంది.

ప్రభుత్వం వెంటనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను బహిర్గతం చేయాలి. తెలంగాణ ప్రయోజనాల కంటే కాంగ్రెస్ అధిష్టానం మెప్పు ముఖ్యమా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, మన రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము అని తాడూరి శ్రీనివాస్,భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com